జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

NIZAMABAD EDITION

నిజామాబాద్ మంగళవారం 9 జూన్ 2026 సంపుటి : 16 సంచిక : 127 పేజీలు : 8 వెల : 1/- RNI No. TELTEL/2010/35558

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528




# యూరియా కోసం ఆందోళన

## పద్మాజివాడిలో ఉదయం నుంచే బారులు

## రైతులను వెంటాడుతున్న యాప్ కష్టాలు

## నిమిషాల్లో వందల బస్తాలు ఖాళీ

**రామారెడ్డి**

యూరియా కోసం రైతులు ఆందోళన చేపట్టారు. సదాశివనగర్ మండలం పద్మాజివాడి సొసైటీకి ఆదివారం 3,500 యూరియా బస్తాలు వచ్చాయి. వీటిని ఉదయం 6 గంటల నుంచి యాప్ ఓపెన్ చేయగా 20 నిమిషాల్లో 1106 యూరియా బస్తాలను రైతులు బుక్ చేసుకున్నారు. బుక్ చేసుకున్న రైతులు యూరియా తీసుకోవడానికి సొసైటీ వద్ద సోమవారం ఉదయం నుంచే బారులు తీరారు. అధికారులు సర్వర్ రావడంలేదని తెలుపడంతో ఆగ్రహించిన రైతులు ఆందోళన చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ జడ్పీటీసీ పడిగెల రాజేశ్వర్‌రావు సొసైటీ వద్దకు చేరుకొన్నారు. మండల వ్యవసాయాధికారి ప్రజాప్రతితో మాట్లాడారు. సొసైటీ పరిధిలో ఐదు కౌంటర్లు ఏర్పాటు చేసి, ఐదు రోజులపాటు యూరియా సరఫరా చేస్తామని మండల వ్యవసాయాధికారి చెప్పడంతో రైతులు శాంతించారు.

**తాడ్వాయి, గున్కుల్‌లో.. :** తాడ్వాయి/నిజాంసాగర్, జూన్ 8: రెండు రోజుల క్రితం తాడ్వాయి మండల కేంద్రంలోని ఆగ్రో కేంద్రాల్లోకి యూరియా రావడంతో రైతులు అక్కడికి పరుగెత్తారు. కానీ యాప్‌లో బుక్ చేసిన వారికి మాత్రమే యూరి యా ఇస్తామని చెప్పడంతో నిరాశ చెందారు. యాప్‌తో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వ్యవసాయాధికారులకు చెప్పగా.... యాప్‌లోని పలు సాంకేతిక సమస్యలను సరిచేస్తామని తెలిపారు. మహ్మద్‌నగర్ మండల కేంద్రంలోని గున్కుల్ సొసైటీకి సోమవారం 900 బస్తాల యూరియా రాగా, కొంతమంది రైతులు యాప్ ద్వారా బుక్ చేసుకుందామని సెల్‌ఫోన్‌లో సైట్ ఓపెన్ చేస్తామనే లోపు మూడు నిమిషాల్లోనే 900 బస్తాల యూరియా ఖాళీ అయిపోయింది. దీంతో రైతులు ఇంటి ముఖం పట్టారు.

# గర్గుల్ గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక



- ప్రత్యేక గ్రామసభ
- గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యమే బలమైన పునాది
- 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై విస్తృత చర్చ
- ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

# క్యాసంపల్లి గ్రామంలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ



- గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యమే బలమైన పునాది
- ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష -- ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

# అంబులెన్స్‌లోనే సురక్షిత ప్రసవం

## సమయస్ఫూర్తితో తల్లి, శిశువు ప్రాణాలను కాపాడిన 108 సిబ్బంది

## ఈఎంటీ ప్రశాంత్ కుమార్, పైలట్ మహేష్ సేవలకు ప్రశంసల వెల్లువ



అత్యవసర పరిస్థితుల్లో 108 అంబులెన్స్ సేవలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయనడానికి మరో ఉదాహరణగా కామారెడ్డి జిల్లాలో చోటుచేసుకున్న ఒక ఘటన నిలిచింది. ఎల్లారెడ్డి మండలం సొంరెగడ్ తండాకు చెందిన లకావత్ యశోద (భర్త గణేష్)కు సోమవారం ఉదయం ప్రసవ వేదనలు ప్రారంభం కావడంతో కుటుంబ సభ్యులు వెంటనే 108 అంబులెన్స్ సేవలను ఆశ్రయించారు. గర్భిణిని మెరుగైన వైద్య సేవల కోసం కామారెడ్డి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే పురిటి నొప్పులు తీవ్రతరం కావడంతో అంబులెన్స్‌లోనే సురక్షితంగా ప్రసవం నిర్వహించడం జరిగింది. వివరాల్లోకి వెళితే, యశోదకు ఉదయం నుంచి పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. వెంటనే 108 అత్యవసర అంబులెన్స్‌కు సమాచారం అందించగా, సిబ్బంది తక్షణమే స్పందించి ఆమెను ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు చేశారు. అయితే కామారెడ్డి వైపు ప్రయాణిస్తున్న సమయంలో లక్ష్మాపూర్ గ్రామ సమీపానికి చేరుకోగానే ప్రసవ వేదనలు ఒక్కసారిగా ఎక్కువయ్యాయి. పరిస్థితి అత్యవసరంగా మారడంతో అంబులెన్స్‌లో విధులు నిర్వహిస్తున్న ఈఎంటీ ప్రశాంత్ కుమార్ తన అనుభవం, సమయస్ఫూర్తిని ప్రదర్శించి ప్రసవానికి అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు.

# డ్రైవర్స్ కాలనీలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సందర్శించిన వార్డ్ సభ్యురాలు సావిత్రి

**విద్యార్థుల సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ, పాఠశాల అభివృద్ధిపై విస్తృత చర్చ**

**ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తమవంతు సహకారం అందిస్తామని హామీ**



**కామారెడ్డి, రూరల్ జూన్ 08 (ప్రజాజ్యోతి):** విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ప్రభుత్వ పాఠశాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని స్థానిక వార్డ్ సభ్యురాలు శ్రీమతి సావిత్రి పేర్కొన్నారు. సోమవారం కామారెడ్డి పట్టణంలోని డ్రైవర్స్ కాలనీలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆమె సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలోని పరిశుభ్రత, మొక్కల సంరక్షణ, విద్యార్థులకు అందుతున్న విద్యా సదుపాయాలు, తరగతి గదుల పరిస్థితి, తాగునీరు, మరుగుదొడ్లు, పాఠశాల పరిసరాల నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపు, హాజరు శాతం మెరుగుదల, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు, పాఠశాల అభివృద్ధికి అవసరమైన చర్యలపై విస్తృతంగా చర్చించారు. విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా సామాజిక బాధ్యత, ప్రకృతి పరిరక్షణ, పరిశుభ్రత వంటి అంశాలపై కూడా అవగాహన పెంపొందించుకోవాలని సావిత్రి సూచించారు. చిన్నప్పటి నుంచే పిల్లల్లో పర్యావరణ స్పృహ పెంపొందితే భవిష్యత్తులో సమాజానికి బాధ్యతగల పౌరులుగా ఎదుగుతారని అన్నారు. పాఠశాల ఆవరణను పచ్చదనంతో నింపేందుకు మరిన్ని మొక్కలు నాటడం, వాటి సంరక్షణలో విద్యార్థులను భాగస్వాములను చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుతం ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పిస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలలు నాణ్యమైన విద్య అందిస్తున్నాయని, ఉపాధ్యాయులు కూడా అంకితభావంతో పనిచేస్తున్నారని ప్రశంసించారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పన విషయంలో స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. పిల్లల ఆరోగ్యం, విద్య, భద్రత, మానసిక వికాసం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, పాఠశాలల అభివృద్ధి ద్వారా సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. విద్యార్థులకు అనుకూలమైన విద్యా వాతావరణం కల్పించేందుకు అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమం కోసం సమయం కేటాయించి పాఠశాలను సందర్శించిన వార్డ్ సభ్యురాలు సావిత్రి, సార్ గారు మరియు ఇతర ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, విద్యార్థుల భవిష్యత్తు కోసం విలువైన సూచనలు అందించడం ఎంతో ప్రోత్సాహాన్నిచ్చిందని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధుల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలు మరింత అభివృద్ధి చెందుతాయని, విద్యార్థులకు మెరుగైన అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులు కూడా వార్డ్ సభ్యురాలిని ఆత్మీయంగా స్వాగతించి తమ విద్యా కార్యక్రమాలు, పాఠశాలలో చేపడుతున్న పచ్చదనం కార్యక్రమాల గురించి వివరించారు. పిల్లలతో మమేకమైన సావిత్రి వారిని బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ప్రోత్సహించారు. పాఠశాల ప్రాంగణంలో ఉన్న మొక్కలను పరిశీలించి వాటి సంరక్షణపై సూచనలు చేశారు. ఈ సందర్భన సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల్లో అందరూ కలిసి పనిచేయాలని నిర్ణయించుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేసి విద్యార్థులకు ఉత్తమ భవిష్యత్తు అందించేందుకు సమిష్టి కృషి అవసరమని కార్యక్రమంలో పలువురు అభిప్రాయపడ్డారు.

# మస్కట్‌లో మృతి చెందిన వలస కార్మికుడి కుటుంబానికి రూ.15.89 లక్షల ఆర్థిక సహాయం

**తహసీల్దార్ చేతుల మీదుగా బాధిత కుటుంబానికి చెక్కు అందజేత**

**జిల్లా కలెక్టర్ ఆదేశాలతో వేగవంతంగా విచారణ పూర్తి**



**కామారెడ్డి రూరల్, జూన్ 08 (ప్రజాజ్యోతి):** ఉపాధి కోసం విదేశాలకు వెళ్లిన ఓ తెలుగు వ్యక్తి మస్కట్ దేశంలో అనారోగ్యంతో మృతి చెందగా, అతని కుటుంబ సభ్యులకు ఆర్థిక భరోసా కల్పించే దిశగా అధికారులు చర్యలు చేపట్టి రూ. 15,89,093 విలువైన చెక్కును అందజేశారు. ఈ ఘటన రాజంపేట మండలంలోని కొండాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే, రాజంపేట మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన శ్రీ ముద్రిచ లాల్య ఉపాధి నిమిత్తం కొన్నేళ్ల క్రితం మస్కట్ దేశానికి వెళ్లి అక్కడ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చాలనే లక్ష్యంతో విదేశాల్లో శ్రమిస్తున్న సమయంలో అనారోగ్యానికి గురై మృతి చెందినట్లు సమాచారం. ఆయన మరణం కుటుంబ సభ్యులను తీవ్ర విషాదంలోకి నెట్టింది.

మస్కట్‌లోని సంబంధిత సంస్థలు, అధికారులు మృతుడికి రావలసిన పరిహారం, బీమా మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాలను కలిపి మొత్తం రూ. 15,89,093 విలువైన చెక్కును భారతదేశానికి పంపించారు. ఈ చెక్కును జిల్లా పరిపాలన ద్వారా బాధిత కుటుంబానికి అందజేయాలని నిర్ణయించి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పంపించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సంబంధిత రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి విచారణ చేపట్టారు. తహసీల్దార్ కార్యాలయం ఆధ్వర్యంలో మృతుడి పూర్తి వివరాలు, స్వగ్రామం, కుటుంబ సభ్యుల వివరాలను పరిశీలించారు. విచారణలో ముద్రిచ లాల్య రాజంపేట మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తి అని నిర్ధారణ అయింది. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను గుర్తించి అవసరమైన ధ్రువీకరణ ప్రక్రియను పూర్తి చేశారు.

అన్ని వివరాలు సక్రమంగా పరిశీలించిన అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మృతుడి భార్యకు రూ. 15,89,093 విలువైన చెక్కును తహసీల్దార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం మరియు పరిపాలన ఎల్లప్పుడూ బాధిత కుటుంబాలకు అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

విదేశాలకు వెళ్లి కష్టపడి పనిచేస్తున్న కార్మికులు దేశ ఆర్థికాభివృద్ధికి కూడా తోడ్పడుతున్నారని అధికారులు పేర్కొన్నారు. అలాంటి కార్మికులు విదేశాల్లో ప్రమాదాలు, అనారోగ్యం లేదా ఇతర కారణాలతో మరణించిన సందర్భాల్లో వారి కుటుంబాలకు అందాల్సిన ప్రయోజనాలు సకాలంలో చేరేలా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని తెలిపారు.

మృతుడి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, తమ కుటుంబానికి రావలసిన మొత్తాన్ని గుర్తించి అందజేయడంలో జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులు, తహసీల్దార్ చేసిన కృషికి కృతజ్ఞతలు తెలిపారు. క్లిష్ట సమయంలో ఈ ఆర్థిక సహాయం తమ కుటుంబానికి ఎంతో ఊరటనిచ్చిందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారులు, గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు మరియు స్థానికులు పాల్గొన్నారు. ముద్రిచ లాల్య మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు అందించిన ఈ ఆర్థిక సహాయం వారి భవిష్యత్ జీవనోపాధికి కొంత మేర ఆసరాగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.

# ఇస్రోజీవాడి రైతుల ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని ఎమ్మెల్యేకు వినతి

**వర్షాల ప్రభావంతో ధాన్యం తడుస్తోందని ఆందోళన వ్యక్తం చేసిన బీజేపీ కార్యకర్తలు**

**రెండు రోజుల్లో కొనుగోలు ప్రక్రియ పూర్తి చేస్తామని ఎమ్మెల్యే**

**కాటిపల్లి వెంకటరమణారెడ్డి హామీ**




కామారెడ్డి రూరల్, జూన్ 08 (ప్రజాజ్యోతి): కామారెడ్డి మండలంలోని ఇస్రోజీవాడి గ్రామంలో రైతులు విక్రయానికి సిద్ధం చేసిన ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి రైతులకు న్యాయం చేయాలని గ్రామ బీజేపీ కార్యకర్తలు స్థానిక ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా కొనుగోలు కేంద్రాల వద్ద నిల్వ ఉంచిన ధాన్యం తడిసి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, రైతులు ఎన్నో కష్టాలు పడి పండించిన పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చినప్పటికీ కొనుగోలు ప్రక్రియ నెమ్మదిగా సాగుతుండటంతో ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ముఖ్యంగా గత కొన్ని రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో ధాన్యం తడిసిపోతోందని, దీంతో నాణ్యత దెబ్బతినే ప్రమాదం ఉందని వివరించారు. రైతుల శ్రమ వృథా కాకుండా వెంటనే కొనుగోళ్లను వేగవంతం చేసి పెండింగ్‌లో ఉన్న ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేయాలని కోరారు. బీజేపీ కార్యకర్తల వినతిపై స్పందించిన ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి సమస్యను సానుకూలంగా పరిశీలించారు. రైతుల ఇబ్బందులను అర్థం చేసుకున్న ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించినట్లు తెలిపారు. గ్రామంలో ఉన్న ధాన్యం మొత్తాన్ని వచ్చే రెండు రోజుల్లో కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు. రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వర్షాల కారణంగా రైతులకు నష్టం కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే హామీపై గ్రామ రైతులు, బీజేపీ కార్యకర్తలు సంతృప్తి వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను వెంటనే విని స్పందించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కొనుగోలు ప్రక్రియ త్వరగా పూర్తయితే రైతులకు ఎంతో ఊరట లభిస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఇస్రోజీవాడి గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్తలు పర్స మైపాల్, ప్రశాంత్, మహిపాల్, రవి తదితరులు పాల్గొని ఎమ్మెల్యేను కలిసి గ్రామ రైతుల సమస్యలను వివరించారు. రైతుల ప్రయోజనాల కోసం నిరంతరం కృషి చేస్తామని వారు తెలిపారు. గ్రామంలోని ధాన్యం కొనుగోళ్ల సమస్య త్వరలోనే పరిష్కారమవుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## ప్రజావాణికి 65 దరఖాస్తులు



**కామారెడ్డి ప్రతినిధి జూన్ 08. (ప్రజాజ్యోతి)** ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రజల నుండి వినతులు స్వీకరించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారులు తమ సమస్యలు, ఫిర్యాదులు, అభ్యర్థనలకు సంబంధించిన దరఖాస్తులను కలెక్టర్‌కు సమర్పించారు. ఈ సందర్భంగా మొత్తం 65 దరఖాస్తులు వచ్చాయని, అర్జీదారులు సమర్పించిన వినతులను జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు పంపిస్తూ, వాటిని పరిశీలించి నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును సకాలంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి లో అదనపు కలెక్టర్ ఎన్ వి గిరి, డిఆర్ఓ పాండు, జెడ్పి సీఈవో చందర్, జిల్లా అధికారులు, తదితరులు ఉన్నారు.

## గంగారం తండాలో మిషన్ భగీరథ నీటి సమస్య పరిష్కారానికి చర్యలు



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) జూన్. 8** ఇందల్వాయి మండల కేంద్రంలోని గంగారం తండా కు మిషన్ భగీరథ త్రాగునీరు సరఫరా కాకపోవడంతో సమస్యకు గల కారణాలను మండల రెవెన్యూ అధికారి ఎమ్మార్వో మిషన్ భగీరథ ఏఈని ప్రశ్నించారు దీనికి స్పందించిన ఏ ఈ గతంలో ఏర్పాటు చేసిన పైప్ లైన్ దెబ్బతీయడంతో నీటి సరఫరా నిలిచిపోయిందని ఆ మనుమతులను గ్రామపంచాయతీ ద్వారానే చేపట్టాలని ఉంటుందని ఆయన తెలిపారు. వెంటనే ఎమ్మార్వో తిరుమన్ పల్లి గ్రామ సర్పంచ్తో ఫోన్లో మాట్లాడి దెబ్బతిన పైపులైను గురించి తవ్వకాలు ద్వారా వెలికి తీయాలని సూచించారు ఎమ్మార్వో ఆదేశాల మేరకు సర్పంచ్ తక్షణమే స్పందించి మిషన్ భగీరథ పైపులను వెలికి తీయించే చర్యలు చేపట్టారు. గంగారం తండాలో మిషన్ భగీరథ పైప్ లైన్ మరమ్మతులు పనులను గ్రామపంచాయతీ సర్పంచ్ సంగీత దిలీప్ తిరుమల సర్పంచ్ కిషన్ ఆధ్వర్యంలో తక్షణమే ప్రారంభించారు ఎమ్మార్వో సూచనలకు స్పందించి సమస్యను పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఇరు గ్రామాల సర్పంచులు పెద్దలు కారోబార్లు గ్రామస్తులు పాల్గొన్నారు

## బచ్చు పురుషోత్తము గుప్త సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ప్రతిభ పురస్కారాల ప్రధానోత్సవము



**సిరికొండ( ప్రజా జ్యోతి)జూన్ 8** సిరికొండ మండలంలోని తాళ్ల రామడుగు గ్రామంలో బచ్చు పురుషోత్తం గుప్తా సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థుల ప్రతిభ పురస్కారాలు ప్రధాన ఉత్సవం జరుగుతుందని కావున సిరికొండ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల పదవ తరగతిలో మెరిట్ సాధించిన విద్యార్థులకు బచ్చు పురుషోత్తం గుప్త కళ్యాణ వేదిక రామడుగు నందు ఉదయం 11 గంటలకు ప్రధానోత్సవం జరుగుతుందని బచ్చు పురుషోత్తం గుప్తా సేవా ఫౌండేషన్ కోఆర్డినేటర్ బండారి నరేష్ తెలిపారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పార్సి అశోక్ గుప్తా డీఈవో, అతిథులుగా గడీల రాములు ఒలంపిక్స్ అధ్యక్షుడు, సీఐ బిక్షపతి,సర్పంచ్ వరలక్ష్మి సంతోష్, తహసిల్దార్ రవీందర్రావు, ఎంపీడీవో కే మనోహర్ రెడ్డి,మండల విద్యాధికారి రాములు నాయక్, సిరికొండ ఎస్సై రామకృష్ణ అన్ని గ్రామాల విద్యార్థులు పాల్గొని ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు

## మహిళా సమాఖ్య భవనానికి భూమి పూజ

**ప్రజాజ్యోతి, ఏర్గట్ల,జూన్8:** మండల కేంద్రం ఏర్గట్లలో ఉపాధి హామీ పథకం కింద రు. 10 లక్షల తో మంజూరైన ఇందిరా మహిళా శక్తి గ్రామ మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి గ్రామ సర్పంచ్ కొలిపాక ఉపేందర్ రెడ్డి సోమవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సున్నపు లక్ష్మి శ్రీనివాస్ తో కలిసి గ్రామ సర్పంచ్ గ్రామాభివృద్ధి కమిటీ ప్రతినిధులు వార్డు మెంబర్లు, మహిళా సమాఖ్య ప్రతినిధులు అధికారులతో కలిసి భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎర్గట్ల పట్టణంలోని రైతు వేదిక ముందు మహిళా సమాఖ్య భవనానికి కేటాయించిన 600 గజాల స్థలంలో ఈ నిర్మాణం చేపడుతున్నట్లు సర్పంచ్ వెల్లడించారు.



ఏర్గట్ల మండల కేంద్రంలో మండల మహిళా సమాఖ్య కార్యాలయం తో పాటు మూడు గ్రామ మహిళా సమాఖ్యలు ఉండగా అన్నింటికీ కలిపి గతంలో నిర్మించిన చిన్న భవనంలోనే కార్యకలాపాలు సాగుతున్నాయి. కాగా తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా అన్ని గ్రామాల్లో మహిళా సమాఖ్య భవనాలకు రూపాయలు 10 లక్షల చొప్పున నిధులు కేటాయిస్తుండడంతో అందులో భాగంగా ప్రతిపాదనలు పంపగా తాజాగా గ్రామ మహిళా సమాఖ్య భవన నిర్మాణ నిమిత్తం రు. 10 లక్షలు మంజూరైనట్లు ఐకెపి ఎపిఎం కుంట గంగాధర్ తెలిపారు. మండల మహిళా సమాఖ్య భవనానికి మరియు మహిళా వర్క్ షెడ్ నిర్మాణానికి సైతం ప్రతిపాదనలు పంపడం జరిగిందని తొందర్లోనే వీటికి కూడా నిధులు మంజూరు అవబోతున్నాయని అనంతరం ఆ భవనాలను కూడా ఇదే స్థలంలో నిర్మించడం జరుగుతుందని ఏపిఎం వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ (వి డి సి) అధ్యక్షులు గుండాల ముత్తన్న,పెద్దమనుషులు, నాయకులు, మహిళా సమాఖ్య ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అర్తడి పంటల సాగుపై రైతులకు ఎమ్మార్వో బాలయ్య సూచనలు

**ఇందల్వాయి. ( ప్రజా జ్యోతి ) జూన్.8** ఇందల్వాయి మండల కేంద్రంలోని గంగారం తాండ గ్రామపంచాయతీ పరిధిలో గ్రామసభ నిర్వహించడం అయినది ఈ గ్రామ సభకు స్పెషల్ ఆఫీసర్గా ఎమ్మార్వో బాలయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలయ్య మాట్లాడుతూ రైతులు అరుతడి పంటలు సాగు పై దృష్టి సాధించాలని సూచించారు వారి పంటలకు బదులుగా పత్తి సోయావీన్ తొగర ఇలాంటి పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు గ్రామంలో విద్యుత్ సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరించుకోవాలని ఆయన తెలిపారు. అలాగే మిషన్ భగీరథ త్రాగునీరు అందని ప్రాంతాలకు నీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామ పరిశుద్ధతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రతి శుక్రవారం నిర్వహించే ఫ్రైడే గ్రేడే కార్యక్రమంలో భాగంగా ప్రతి గల్లీ ప్రతి ఇంటికి శుభ్రంగా ఉంచాలని సూచించారు నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవాలని ఆయన సూచించారు. చెత్తాచెదారం పెరిగిపోకుండా గ్రామంలోని సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని ఆయన అన్నారు. అనంతరం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సుమలత మాట్లాడుతూ 18 ఏళ్ల లోపు పిల్లలకు



నిర్వచక్ర వాహనం ఇవ్వరాదని సూచించారు నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు ఇచ్చిన వారి పైన నడిపిన వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసి ఓటిపి వివరాలు అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ చెప్పవద్దని సూచించారు లేదా ఇతర అత్యవసర పరిస్థితులు ఎదురైతే 1930 సైబర్ హెల్ప్ లైన్ లేదా 100కు ఫోన్ చేయాలని తెలిపారు. గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరు నిరాకరించాలని గంజాయి విక్రమించే వారి గురించి సమాచారం అందించిన వారికి తగిన ప్రోత్సాహం అందజేస్తామని పేర్కొన్నారు వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని దివ్య చక్రవాహనులపై



ఇద్దరికీ మించి ప్రయాణించకూడదని చెప్పారు. త్రిబుల్ రైడింగ్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. అనంతరం గ్రామ సర్పంచ్ సంగీత దీప్ మాట్లాడుతూ గ్రామంలో 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఇని గుర్తింపు ఓటరు జాబితాలో నమోదు చేయాలని సూచించారు ప్రతి అర్హుడు తన ఓటు హక్కును వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని ఆమె కోరారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు తెలియని అంశాలను గ్రామస్తులు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ గ్రామ సభలో గ్రామ ప్రజలు రైతులు ప్రజాప్రతినిధులు గ్రామపంచాయతీ సిబ్బంది అధికారులు వార్డ్ మెంబర్లు ప్రతి ఒక్కరు పాల్గొన్నారు

# మృగశిర కార్తె... తొలకరికి స్వాగతం

మృగశిర కార్తె వేళ ఒక్క సారిగా తగ్గిన ఉష్ణోగ్రతలతో ప్రజల్లో ఉత్సాహంమిరుగు సందర్భంగా చేపల కొనుగోలుకు ప్రజల పోటా పోటీ వర్షాకాలానికి స్వాగతం....సాగుకు సన్నద్ధం అవుతున్న అన్నదాతలు. ప్రజాజ్యోతి, ఏర్గట్ల, జూన్8: మృగశిరకార్తె(మిరుగు) సందర్భంగా తొలకరి స్వాగతానికి గ్రామాల్లో ఉత్సాహం వెల్లివిరిసింది ఒక్కసారిగా తగ్గిన ఉష్ణోగ్రతల తో వాతావరణంలో చల్లదనంతో వేసవి తాపం తగ్గి ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. మృగశిర కార్తె ప్రారంభం కావడంతో అనేక ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా తగ్గి చల్లని వాతావరణం నెలకొంది. ఉదయం, సాయంత్రం వేళల్లో చల్లదనం పెరగడంతో ప్రజలు తొలకరి సీజన్ను స్వాగతిస్తున్న ఆనందంలో మునిగిపోయారు. వర్షాల ఆరంభ సూచనగా భావించే ఈ కాలం రైతులకు ఆశలను రేకెత్తిస్తోంది.చేపల కొనుగోలుకు పోటాపోటీతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. మృగశిర కార్తె సందర్భంగా చేపల విందు సంప్రదాయం కొనసాగుతూ గ్రామాలు, పట్టణాల్లో చేపల మార్కెట్లు కిటకిటలాడుతున్నాయి. ప్రజలు మంచి ఆరోగ్యం, శుభం కలుగుతుందని విశ్వసిస్తూ చేపల కొనుగోలుకు పోటాపోటీగా తరలివస్తున్నారు. చేపల విక్రయాలు భారీగా పెరగడంతో వ్యాపారులకు మంచి ఆదాయం లభిస్తోంది. వర్షాకాలానికి స్వాగతం పలుకుతూ సాగు పనులకు సన్నద్ధమవుతున్న అన్నదాతలు– – వర్షాకాలం ఆరంభ సంకేతంగా భావించే మృగశిర కార్తెతో రైతులు వ్యవసాయ పనులకు సిద్ధమవుతున్నారు. పొలాల దున్నకం, విత్తనాల సిద్ధం వంటి పనులను వేగవంతం చేస్తూ మంచి వర్షాల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. పంటలు సమృద్ధిగా పండాలని గ్రామాల్లో ప్రత్యేక పూజలు, సంప్రదాయ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రతిఏటా అనవాయితీగా వస్తున్న ఆచారంతో గ్రామీణ ప్రజల జీవితంలో, ఆనందం వెల్లి విరిసింది. మృగశిర కార్తె సందర్భంగా చేపల విందు, కుటుంబ కలయికలు, గ్రామీణ ఉత్సవాలు ప్రజల మధ్య ఐక్యతను పెంచుతున్నాయి. సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ వర్షాకాలానికి స్వాగతం



పలుకుతూ గ్రామీణ జీవనం కొత్త ఉత్సాహంతో నిండిపోతోంది.

# గ్రామ సభలో ప్రభుత్వ పాఠశాల లో తమ పిల్లలను చేర్పించి ఆదర్శంగా నిలిచినా బస్సాపూర్

**ప్రజా జ్యోతి, బాల్కొండ జూన్ 8** బస్సాపూర్ గ్రామసభలో ప్రభుత్వ బడిలో తమ పిల్లలను చేర్పించి ఆదర్శంగా నిలిచిన బస్సాపూర్ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ ఊర్లోని పిల్లలంతా సర్కార్ బడికే ప్రవేట్ స్కూల్కి పంపమని అన్నారు.వేల రూపాయల ఫీజులతో ప్రైవేట్ పాఠశాలల వైపు పరుగులు తీస్తున్న ఈ రోజుల్లో బాల్కొండ మండలంలోని బస్సాపూర్ గ్రామం ఆదర్శంగా నిలిచింది. తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకే పంపించాలని గ్రామస్తులంతా గ్రామసభలో ఏకగ్రీవంగా తీర్మానించారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వ బడులనే బలోపేతం చేయాలని అప్పోసొప్పో చేసి వేల రూపాయలు చెల్లించి తమ పిల్లలను ప్రైవేటు,కార్పొరేట్ పాఠశాలకు పంపిస్తున్నారు. తల్లిదండ్రులు.పేద మధ్య తరగతి అన్న తేడా లేకుండా ప్రైవేట్ పాఠశాలలకే జై కొడుతున్నారు.ప్రైవేట్ పాఠశాలలకు పంపితేనే తమ పిల్లల బతుకు మారుతుందని ప్రభుత్వ పాఠశాలలకు పంపితే పిల్లలకు చదువు రాదని క్రమశిక్షణ కోల్పోతారని అపనమ్మకంతో ప్రైవేట్ పాఠశాలలకు క్యూ కడుతున్నారు.కానీ అన్ని ఊర్లు ఒక లెక్క బస్సాపూర్ గ్రామంలో మాత్రం మరో లెక్క అంటున్నారు.గ్రామస్తులు ప్రైవేట్ పాఠశాలలు వద్దు ప్రభుత్వ బడులే ముద్దు అంటూ పిలుపునిస్తున్నారు. ఊరు ఊరంతా ఒక్కటయి తీర్మానం చేశారు.ప్రభుత్వ పాఠశాలలకే జై కొట్టి ఔరా అనిపించుకుంటున్న ఆ ఊరు గురించి ఎంత చెప్పినా తక్కువేనని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలిచిన గ్రామ సర్పంచ్ శ్రీనివాస్,ఉప సర్పంచ్ వంశీలను మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ గ్రామ సభలో సన్మానించారు.వారు తమ పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించి ఆదర్శంగా నిలిచారన్నారు.గ్రామసభలో బడిబాట గురించి మండల విద్యాశాఖ అధికారి సుదీర్ఘ వివరణను ఇచ్చారు. ప్రయోజనాలు: ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత కలిగిన ఉపాధ్యాయులు,నాణ్యమైన విద్య, గురుకుల కోచింగ్,రకాల ఉపకార వేతనాలు,త్రిబుల్ ఐటీ నన్ను సీట్లు ఉచిత పాఠ్యపుస్తకాలు,ఉచిత నోట్ బుక్స్,అల్పాహారం, ప్రావిన్యులైన,ఉన్నతమైన విద్యార్హతలు గల, ఉపాధ్యాయులచే బోధన,ఫీల్డ్ ట్రిప్స్,విజ్ఞానం,వినోద విహారయాత్రలు,అధునాతన సైన్స్ ల్యాబ్లు,కంప్యూటర్ ల్యాబ్ లు, ఐ .ఎఫ్. పి. ప్యానెల్



ద్వారా డిజిటల్ విద్యాబోధన, యూనిఫాం,మరియు మధ్యాహ్న భోజన పథకం, తదితర విషయాలపై గ్రామస్తులకు,తల్లిదండ్రులకు సుదీర్ఘ అవగాహన కల్పించారు కావున గ్రామ ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సహకరించాలని కోరారు. గ్రామంలో విలేజ్ ఎడ్యుకేషన్ కమిటీ ఏర్పడి పాఠశాల అభివృద్ధికి ఎప్పటికప్పుడు సమీక్షించాలని ప్రతి నెల తల్లిదండ్రుల సమావేశానికి హాజరై తమ యొక్క పిల్లల బాగోగులను తెలుసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీనివాస్,ఉప సర్పంచ్ వంశీ, వార్డు సభ్యులు గ్రామాభివృద్ధి కమిటీ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోయడ

# మహిళా సంఘాల భవనాలకు ఘనంగా భూమి పూజ

**?కమ్మర్ పల్లి (ప్రజాజ్యోతి), జూన్ 08**: మండలం లోని ఉప్లూర్ గ్రామంలో సోమవారం మహిళా సంఘాల భవనాల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఏనుగందుల శైలేందర్, మండల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు మరియు గ్రామ పెద్దలతో కలిసి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శైలేందర్ గారు మాట్లాడుతూ, మహిళా సాధికారతకు దోహదపడి మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ఈ మహిళా భవనాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ?సంఘాల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు మరియు వివిధ సంక్షేమ కార్యక్రమాల నిర్వహణకు ఇది కేంద్రంగా మారుతుందని ఆయన పేర్కొన్నారు. మహిళా సంఘాలు గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని, వారి కార్యకలాపాలకు శాశ్వత వేదిక ఏర్పడటం ఆనందదాయకమని అన్నారు. నిర్మాణ పనులు త్వరగా పూర్తి అయి మహిళా సంఘాలకు అందుబాటులోకి రావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం కిరణ్ కుమార్, పీఆర్ ఏఈ రాజన్న, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు డాక్టర్ నరేష్, ఐకేపీ సీసీ నవీన్, వీఓఏ లు అనూష, రామదేవి, ఉమ, ప్రేమల, మరియు ఓబీలు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సిరికొండలో 99 రోజుల ప్రణాళిక లో భాగంగా గ్రామ సభలు



**సిరికొండ( ప్రజా జ్యోతి )జూన్ 8** సిరికొండ మండలం చిన్నవాల్గొట్,పెద్దవాల్గొట్ గ్రామాల్లో సోమవారం 99 రోజుల ప్రజా ప్రణాళికలో భాగంగా గ్రామసభలు నిర్వహించారు ఈ సందర్భంగాఎంపీడీఓ కే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి గ్రామంలో వరదలు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామాల్లో దోమలు ప్రబలకుండా మీరు నిల్వ ఉండకుండా చూడాలని మీరు నిల్వ ఉన్నచో దోమల లార్వా తయారవుతుందని దాని ద్వారా వర్షాకాలంలో సీజన్లో ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని లేనిచో దోమల ద్వారా మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి జ్వరాలు వస్తాయని వచ్చినా రెండు రోజుల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తడి పొడి చెత్త, ఇంకుడుగుంతలు, ఆరుతడి పంటలపై అవగాహన కల్పించారు సర్పంచులు పిట్ల వనిత నర్సింగ్, గణేష్, గోవర్ధన్ రెడ్డి,రాము, అన్ని శాఖల అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు

# బట్ట పూర్ గ్రామ పరిధిలో కాకతీయ కెనాల్ పూడికతీత పనులు



ప్రజాజ్యోతి, ఏర్గట్ల, జూన్8: ఉపాధిహామీ పథకంలో భాగంగా కాకతీయ మెయిన్ కెనాల్ నుండి బట్టాపూర్ గ్రామానికి వచ్చే 18డి కాలువ పూడికతీత పనులపై గ్రామ పంచాయతీ నుండి ఇచ్చిన తీర్మాణాన్ని మండల ఏ.పి.ఓ ఆమోదం తెలపడంతో ఈ రోజు ఉపాధిహామీ కూలీలతో కాలువలోని పూడికతీత పనులను గ్రామ సర్పంచ్ ప్రవీణ్ యాదవ్,ఉప సర్పంచ్ దయానంద్,సెక్రటరీ వనిత, ఫీల్డ్ అసిస్టెంట్ రామకృష్ణ గార్లతో కలిసి పనులను ప్రారంభించడం జరిగింది.

# గడ్కోల్ లో నిన్నటి భారీ వర్షానికి చెంచుల ఈరవ్వ కు చెందిన ఇంటి పైకప్పు కూలిపోవడంతో 5000 రూపాయలు సహాయం చేసిన : ఉప సర్పంచ్ రొక్కం సంపత్ రెడ్డి

**సిరికొండ ( ప్రజా జ్యోతి)జూన్ 8** సిరికొండ మండలం గడ్కోలు గ్రామానికి చెందిన చెంచుల ఈరవ్వ చెందిన ఇల్లు పైకప్పు కూలిపోవడంతో అవడంతో ఆమె ఇంటిలో ఉన్న నిత్యం వస్తువులు బియ్యం పప్పులు వర్షానికి తడిసి ముద్ద అయ్యాయి ఈరోజు ఉదయం వారి ఇంటిని పరిశీలించిన గ్రామ ఉపసర్పంచ్ రొక్కం సంపత్ రెడ్డి 5000 రూపాయలు సహాయం చేయడం జరిగింది ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గ్రామ పరిపాలన అధికారి గ్రామంలో ధ్వంసం పరిశీలించి ఎమ్మార్వోకు నివేదిక సమర్పిస్తానని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు సంద్ర శంకర్, తలారి హేమంత్ గ్రామస్తులు పాల్గొన్నారు



# గడ్కోలు లో నిన్న వర్షానికి కూలిన చెట్లువిద్యుత్ స్తంభాల తొలగింపు



**సిరికొండ ( ప్రజా జ్యోతి)జూన్ 8** సిరికొండ మండలం గడ్కోలలో నిన్న రాత్రి కురిసిన భారీ వర్షానికి రోడ్లపై చెట్లు విరిగిపడగా విద్యుత్ స్తంభాలు కూడా కూలిపోయాయి రోడ్లపై చెట్లు పడిపోవడంతో దీంతో గ్రామ సర్పంచ్ సంద్ర లతా శంకర్, ఉపసర్పంచ్ రొక్కం సంపత్ రెడ్డి జెసిబి సహాయంతో చెట్లను విద్యుత్ స్తంభాలను తొలగించారు రాత్రి నుంచి గ్రామంలో విద్యుత్ కు అంతరాయం కలగడం వల్ల లైన్ ఇన్స్పెక్టర్ రామ్మోహన్ రావు, లైన్మెన్ భాస్కర్, విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు

# పంది మడుగు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నగదు బహుమతి అందజేసిన: జరుపుల గోవింద్‌శ్రీ=హా( రిటైర్డ్)



**సిరికొండ (ప్రజా జ్యోతి)**జూన్ 8సిరికొండ మండలం పందిమడుగు ప్రభుత్వ పాఠశాలల ను ప్రోత్సహించేందుకు, అక్కడి ఉపాధ్యాయులందరూ అర్హత కలిగి, సమర్థంగా బోధిస్తున్నారనే సందేశంతో – పేద విద్యార్థులకు అన్ని సౌకర్యాలు అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ముందుకు సాగుతోంది.
ఈ స్ఫూర్తితో, సాయి ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో జరుపుల గోవిందు, ×=హా (రిటైర్డ్), కాంగ్రెస్ కో–ఆర్డినేటర్, చీఓఎ రూరల్ మరియు డా. లీలా గోవిందు గారు పందిమడుగు ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు పోటీత్వం పెంచేందుకు 1వ, 2వ, 3వ బహుమతులుగా నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం పాఠశాల ఉపాధ్యాయిని శ్రీమతి స్వప్న గారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీ మాలావత్ గోవింద్, మాజీ సర్పంచ్ శ్రీ బుకియా ఎంజీ, ఎణూ, ఉప సర్పంచ్, గ్రామ వార్డు సభ్యులు, కాంగ్రెస్ యువ నాయకులు మాలావత్ రవి, మాలావత్ రాములు నాయక్, మాలావత్ గంగ, మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కు వ్యతిరేకంగా అక్బర్ నగర్ గ్రామస్తుల ధర్నా




**రుద్రూర్, జూన్ 8 (ప్రజా జ్యోతి) :** అక్బర్ నగర్ గ్రామంలో అక్రమంగా మొరం త్రవ్వకాలను నిలిపివేయాలని రుద్రూర్ మండలం అక్బర్ నగర్ గ్రామస్తులు సోమవారం తహసిల్దార్ కు వ్యతిరేకంగా సమీకృత మండల సముదయ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. అక్బర్ నగర్ గ్రామ శివారులో గల గుట్టకు మొరం త్రవ్వకాలు చేపట్టడానికి తహసిల్దార్ బయటి ఊరు వారికి విచ్చలవిడిగా అనుమతులు ఇస్తున్నారు. కానీ గ్రామ ప్రజలకు మాత్రం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలకు కొరకు మొరం తవ్వకానికి వేబిల్ తప్పనిసరి అని అన్నారు. గ్రామస్తులుగా మేము దానికి వ్యతిరేకంగా ఆ తవ్వకాలను నిలిపి వేశమని, దానిని దృష్టిలో పెట్టుకొని గ్రామంలో హిందూ స్మశాన వాటికలో కీస్టోన్ కంపెనీ వారు దానిని అభివృద్ధి చేసి ఇస్తాం అంటే గ్రామ సభలో తీర్మానం చేసి ఇచ్చామని అన్నారు. తహసీల్దార్ వేబిల్ ఇచ్చిన మొరం తవ్వకాలు ఆపివేశారని కనుక మీ స్మశాన వాటిక కూడా నేను నడవనివ్వనని ఆ అభివృద్ధిని అడ్డుకున్నారని పేర్కొన్నారు. అంటే ప్రజా ప్రయోజనం కోసం గ్రామస్తులకు ఉపయోగపడే వాటికి అనుమతి ఇవ్వకుండా తహసీల్దార్ కు ఆదాయం సమకూర్చే వాటికి ఎక్కువ మక్కువ చూపుతున్నారని తీవ్రంగా మండిపడ్డారు. ఇక నుండి గ్రామంలో గ్రామస్తులకు కాకుండా బయటి వ్యక్తులకు మొరం ఇవ్వమని అన్నారు. తక్షణమే తహసీల్దార్ స్మశాన వాటిక పనులను కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేని యెడల దేనికైనా గ్రామస్థులు అందరం సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కార్తీక్, అశోక్ గౌడ్ , గౌతం, రజాక్, ఫహీమ్, రాకేష్, పవన్, మొహమ్మద్, అజార్ , ఇమ్రాన్, వినయ్, అశోక్ కాంబ్లె, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలంలో ప్రహారీ గోడ నిర్మాణం చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

– గ్రామ పంచాయతీ సెక్రెటరీకి వినతి



**రుద్రూర్, జూన్ 8 (ప్రజాజ్యోతి) :** రుద్రూర్ మండల కేంద్రంలోని జవహర్ నగర్ కాలనీ వాసులు సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సెక్రెటరీ ప్రేమ్ దాస్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జవహర్ నగర్ కాలనీవాసులు మాట్లాడుతూ.. జవహర్ నగర్ కాలనీలో గతంలో ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో ఇల్లు నిర్మాణాలు చేసుకున్నారని, 33లి33 స్థలం కానీ జవహర్ నగర్ కాలనీలో వాటర్ ట్యాంకు ముందట వారి స్థలంలో కాకుండా ప్రభుత్వ స్థలంలో రుద్రూర్ గ్రామం ఏర్పడినప్పుడు ప్రధాన రోడ్డు ఉండేదని అన్నారు. ఆ స్థలంలోనే అక్రమంగా ప్రహరీ గోడ నిర్మాణం చేపడుతున్నారని పేర్కొన్నారు. గత సంవత్సరంలో కూడా వారు ప్రహరీ గోడ నిర్మిస్తామంటే గ్రామ సర్పంచ్ చొరవతో నిర్మాణాన్ని ఆపడం జరిగిందన్నారు. మళ్లీ ఇప్పుడు ప్రభుత్వ స్థలంలోనే ప్రహరీ గోడ నిర్మాణం చేపడుతున్నారని, ప్రభుత్వ స్థలంలో కాకుండా మీ స్థలంలో మీరు నిర్మాణం చేపట్టాలని చెప్పగా, వారు దురుసు పదజాలలతో దూషిస్తున్నారని పేర్కొన్నారు. కావున గ్రామ సర్పంచ్ ఇందూరు సునీత చంద్రశేఖర్, పంచాయతీ సెక్రెటరీ ప్రేమ్ దాస్ లు వెంటనే స్పందించి ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించి హద్దులు చూపెట్టి సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరారు. అదేవిధంగా జవహర్ నగర్ కాలనీలో కవిత ఇంటి నుంచి కల్లు డిపో వరకు అక్రమంగా నిర్మించుకున్న ఇళ్ల నిర్మాణాలను తొలగించాలని వారు కోరారు. వినతిపత్రాన్ని అందజేసిన వారిలో భాస్కర్, కుమ్మరి గణేష్, శివ, రవి తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన ధర్పల్లి నూతన ఎస్ఐ

నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఎమ్మెల్యేతో భేటీ
సమర్థవంతంగా పనిచేయాలని ఎమ్మెల్యే సూచన



**నిజామాబాదు రూరల్ ( ప్రజా జ్యోతి)జూన్ 8** ఇటీవల నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల పోలీస్ స్టేషన్ ఎస్ఐ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన జి. సందీప్ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. శాంతిభద్రతలు పరిరక్షణలో సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని ఎమ్మెల్యే సూచించారు.అనంతరం పలు అంశాల పై చర్చించారు

# బోధన్ ప్రజావాణి లో ఆరు దరఖాస్తులు వచ్చాయి ఆర్డీవో ఎం.విజయ కుమారి తెలిపారు..




**ప్రజా జ్యోతిబోధన్ జూన్ 08 :** బోధన్ డివిజనల్ ప్రజావాణి కార్యక్రమం సోమవారం బోధన్ పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించారు. చేపట్టిన కార్యక్రమంలో 6 దరఖాస్తులు నమోదు అయ్యాయని కార్యాలయం అధికారులు పేర్కొన్నారు. రేషన్ కార్డుల సమస్య, ఆన్లైన్ ఇసుక బుకింగ్, భూ సమస్య, ఇందిరమ్మ ఇల్లు పేమెంట్ సమస్య, భూమి మార్కెట్ విలువ మొదలగు సమస్యల పైన ప్రజలు తమ సమస్యలని ప్రభుత్వం దృష్టి కి తీసుకువచ్చారని తెలిపారు.

# పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని నిరసన. బోధన్ అంబేద్కర్ చౌరస్తాలో సిపిఐ మాస్ లైన్ ధర్నా..




**ప్రజా జ్యోతి బోధన్ జూన్08 :** బోధన్ పట్టణ హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా)పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పెరిగిన గ్యాస్ సిలిండర్ ధరలకు నిరసనగా కాళీ గ్యాస్ సిలిండర్ తో పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి.మల్లేష్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ధరలను పెంచబోమని చెప్పి, అధికారంలోకి వచ్చిన తర్వాత ధరలు సామాన్యులకు అందనంత ఎత్తుకు పెంచిన ఘనత మోడీ ది అని తీవ్రంగా మండిపడ్డారు. మార్చి 7న సిలిండర్ పై 60 రూపాయలు పెంచి, మూడు నెలలకి ఇప్పుడు మళ్లీ 29 రూపాయలు పెంచి పేద,మధ్యతరగతి ప్రజల పైన విపరీతమైన భారాన్ని మోపిందని ఎన్నికలకు ముందు ధరలు పెంచబోము, దేశంలో మోడీ ఇంధన వనరులకు కొదవలేదు సరిపడా ఉన్నాయని తెలిపారన్నారు. పెంచిన ధరల్ని వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే దేశ ప్రజలే బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పడాల శంకర్, సీతారాం, ప్రగతిశీల మహిళా సంఘం పట్టణ అధ్యక్షురాలు నాగమణి, లక్ష్మి, గంగామణి, నాగమణి, కృష్ణ, దేవయ్య, లాలయ్య, సాయిలు, పోశెట్టి, శంకర్, హనుమాన్లు, లక్ష్మణ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా స్థలాలను కబ్జా చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి

– తహసీల్దార్ కు వినతిపత్రం అందజేత



**రుద్రూర్,జూన్ 8(ప్రజాజ్యోతి):** రుద్రూర్ మండల కేంద్రంలోని జవహర్ నగర్ కాలనీలో కొంతమంది ప్రభుత్వ స్థలాలను అక్రమంగా కబ్జా చేసి రేకుల షెడ్లు, ఇల్లు నిర్మించుకుని పట్టాలు కూడా చేసుకున్నారని జవహర్ నగర్ కాలనీవాసులు సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ తారాబాయికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అక్రమంగా ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రాన్ని అందజేసిన వారిలో కమ్మరి సాయిలు, బండారి భాస్కర్, కుమ్మరి గణేష్, దౌర్ సాయిలు, శివ తదితరులు ఉన్నారు.

# చంద్రాన్‌పల్లి గ్రామ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యేను కలిసిన గ్రామ విడిసి సర్పంచ్ ఉప సర్పంచ్





**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) జూన్.** 8 ఇందల్వాయి మండల కేంద్రంలోని చంద్రాన్‌పల్లి గ్రామపంచాయతీకి సంబంధించిన పలు సమస్యల పరిష్కారం కోసం గ్రామ ప్రతినిధులు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వినతిపత్రం సమర్పించారు. గ్రామ ప్రజల సమస్యలను ఎమ్మెల్యేకు వివరించిన అనంతరం, ఆయన సానుకూలంగా స్పందిస్తూ గ్రామాభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకొని వీలైనంత త్వరగా సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వి.డి.సి చైర్మన్ నరసయ్య పెద్దలు, ఉప సర్పంచ్ సంజీవ్ గౌడ్ , సర్పంచ్, అరటి రఘు. శ్రీనివాస్ రెడ్డి. లక్పతి రెడ్డి. బాలయ్య కిష్టయ్య సాయికుమార్ ఆశన్న సుదర్శన్ బాలయ్య చిన్న రవి గౌడ్ గ్రామపంచాయతీ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొని గ్రామ సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు.

# ఎరువుల నిల్వలు పరిశీలన



నిజామాబాద్ రూరల్, ప్రజాజ్యోతి: డిచ్ పల్లి మండలం బర్దిపూర్ సొసైటీని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ విరస్వామి సందర్శించారు. ఎరువుల నిల్వలు, పంపిణీకి సంబంధించిన అన్ని రికార్డులను తనిఖీ చేశారు. ఎరువుల సరఫరా, లభ్యత, యూరియా అప్లికేషన్ బుకింగ్‌కు సంబంధించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఏవో ఆంజనేయులు, సొసైటీ సీఈఓ నారాయణ రెడ్డి, ఏఈఓ శ్రవణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# 19 తేదీలోపు బీఈడీ, బీపీఈడీ పరీక్ష ఫీజు చెల్లించాలి

**నిజామాబాద్ రూరల్, ప్రజాజ్యోతి:** తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో బీఈడీ, బీపీఈడీ 2, 4 సెమిస్టర్ల రెగ్యులర్, 1, 2, 3, 4 సెమిస్టర్ల బ్యాక్‌లాగ్(2022 బ్యాచ్ నుంచి) పరీక్ష ఫీజు ఈ నెల 19 తేదీలోపు చెల్లించాలని కంట్రోలర్ సంపత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. రూ. 100 అపరాధ రుసుముతో ఈ నెల 20 వరకు చెల్లించవచ్చన్నారు. పూర్తి వివరాలు తెలంగాణ యూనివర్సిటీ ఔవఎంశ్వ లో పొందుపరిచినట్లు పేర్కొన్నారు.

# తెయూలో 9 నుంచి ఇంటిగ్రేటెడ్ పరీక్షలు

**నిజామాబాద్ రూరల్, ప్రజాజ్యోతి:** తెలంగాణ యూనివర్సిటీలో ఈ నెల 9వ తేదీ నుంచి ఇశీటిగ్రేటెడ్ కోర్సుల ఆరో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలు ప్రారంభమవుతాయని కంట్రోలర్ ఆచార్య సంపత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.
ఈ పరీక్షలు ఈ నెల 15తో ముగుస్తాయన్నారు. పూర్తి వివరాలు తెలంగాణ యూనివర్సిటీ వెబ్ సైట్లో పొందుపర్చామన్నారు.

# గ్రామసభ అనంతరం ఎస్ హెచ్ ఓ ఎమ్మార్వో లకు ఘన సన్మానం



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) జూన్.** 8 ఇందల్వాయి మండల కేంద్రంలోని గంగారం తండా గ్రామపంచాయతీ పరిధిలో ఈరోజు గ్రామసభ నిర్వహించారు. గ్రామ అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు గ్రామ ప్రజలు సమస్యలు చాటి పరిష్కారాలపై సభలో చర్చించారు. గ్రామ సభ విజయవంతంగా ముగిసిన అనంతరం విధులు నిర్వహణలో ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తిస్తూ సంబంధిత ఎస్హెచ్ఓ ఎమ్మార్వోలను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారికి శాలువాలు కప్పి పుష్పగుచ్ఛ అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంగీత దిలీప్ ఉపసర్పంచ్ ధూమ వార్డు సభ్యులు బుజ్జి మమత బాబూలాల్ గ్రామ కార్యదర్శి గ్రామ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి అధికారులు అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు భవిష్యత్తులో కూడా అధికారులు ప్రజాప్రతినిధులు సమయానయంతో పనిచేసే గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షిస్తూ గ్రామ సభ అనంతరం జరిగిన ఈ సన్మాన కార్యక్రమం ఆవుతులను ఆకట్టుకుంది

# బోధన్‌లో ఘనంగా 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' వార్డు సభలు...

**ప్రజా జ్యోతి బోధన్. జూన్. 8** బోధన్ పట్టణ పరిశుభ్రత , ఓటర్ల జాబితా సవరణ, సైబర్ నేరాలపై అవగాహన ఈరోజు తేది : 08.06.2026 బోధన్ పట్టణంలోని తిరుమల తిరుపతి దేవస్థానం (ఋఖ) కళ్యాణ మండపంలో 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా 21వ వార్డు నుండి 30 వ వార్డుల సంయుక్త వార్డు సభను నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమములో బోధన్ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) వెంకటనారాయణ, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ గణేష్, బోధన్ మండల =× శ్రీనివాస్ ,మెప్మా పట్టణ సమన్వయకర్త శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మెప్మా సమన్వయకర్త మాట్లాడుతూ బోధన్ పట్టణాన్ని సుందరంగా, ఆదర్శంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఇళ్లలో తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ ఆటోలకే అందించాలని, ఇంటి ముందున్న డ్రైనేజీ లలో చెత్త వేయకూడదని స్పష్టం చేశారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని, దోమల నివారణకు మోరీలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని కోరారు.




అనంతరం =× మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ తమ పేర్లను ఓటర్ల జాబితాతో మ్యాప్ చేసుకోవాలని, ఈ ప్రక్రియను వంద శాతం విజయవంతం చేయడానికి వార్డు కౌన్సిలర్లు, వార్డు ఆఫీసర్లు, బీఎల్వోలు (దీూాం) సమన్వయంతో కృషి చేయాలని కోరారు. టౌన్ సీఐ వెంకటనారాయణ మాట్లాడుతూ సమాజానికి శాపంగా మారిన గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు యువత బానిస కాకుండా తల్లిదండ్రులు తమ పిల్లలను కనిపెట్టుకుని ఉండాలన్నారు. అలాగే పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తులకు ఓటీపీలు ( చెప్పకూడదని హెచ్చరించారు. ఈ మధ్య కాలంలో 'డిజిటల్ అరెస్ట్' పేరుతో వస్తున్న దొంగ కాల్స్ నమ్మి మోసపోవద్దన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి వార్డులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని, మైనర్లకు (చిన్నపిల్లలకు) వాహనాలు ఇస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, వార్డు అధికారులు, మెప్మా సిబ్బంది, మహిళా సమాఖ్య సంఘాల సభ్యులు, మున్సిపల్ సిబ్బంది మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# అంబులెన్స్‌లోనే సురక్షిత ప్రసవం

## సమయస్ఫూర్తితో తల్లి, శిశువు ప్రాణాలను కాపాడిన 108 సిబ్బంది

## ఈఎంటీ ప్రశాంత్ కుమార్, పైలట్ మహేష్ సేవలకు ప్రశంసల వెల్లువ

**కామారెడ్డి, రూరల్ జూన్ 08 (ప్రజాజ్యోతి):** అత్యవసర పరిస్థితుల్లో 108 అంబులెన్స్ సేవలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయనడానికి మరో ఉదాహరణగా కామారెడ్డి జిల్లాలో చోటుచేసుకున్న ఒక ఘటన నిలిచింది. ఎల్లారెడ్డి మండలం సొంరెగడ్ తండాకు చెందిన లకావత్ యశోద (భర్త గణేష్)కు సోమవారం ఉదయం ప్రసవ వేదనలు ప్రారంభం కావడంతో కుటుంబ సభ్యులు వెంటనే 108 అంబులెన్స్ సేవలను ఆశ్రయించారు. గర్భిణిని మెరుగైన వైద్య సేవల కోసం కామారెడ్డి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే పురిటి నొప్పులు తీవ్రతరం కావడంతో అంబులెన్స్‌లోనే సురక్షితంగా ప్రసవం నిర్వహించడం జరిగింది. వివరాల్లోకి వెళితే, యశోదకు ఉదయం నుంచి పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. వెంటనే 108 అత్యవసర అంబులెన్స్‌కు సమాచారం అందించగా, సిబ్బంది తక్షణమే స్పందించి ఆమెను ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు చేశారు. అయితే కామారెడ్డి వైపు ప్రయాణిస్తున్న సమయంలో లక్ష్మాపూర్ గ్రామ సమీపానికి చేరుకోగానే ప్రసవ వేదనలు ఒక్కసారిగా ఎక్కువయ్యాయి. పరిస్థితి అత్యవసరంగా మారడంతో అంబులెన్స్‌లో విధులు నిర్వహిస్తున్న ఈఎంటీ ప్రశాంత్ కుమార్ తన అనుభవం, సమయస్ఫూర్తిని ప్రదర్శించి ప్రసవానికి అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు.

అంబులెన్స్‌లో అందుబాటులో ఉన్న వైద్య పరికరాలు, అత్యవసర ప్రసవ కిట్‌ను వినియోగిస్తూ గర్భిణికి ధైర్యం చెప్పి సురక్షితంగా ప్రసవం నిర్వహించారు. ఉదయం 9.40 గంటల ప్రాంతంలో యశోద ఆరోగ్యవంతమైన శిశువుకు జన్మనిచ్చింది. ప్రసవం అనంతరం తల్లి, బిడ్డ ఆరోగ్య పరిస్థితిని పరిశీలించిన ఈఎంటీ అవసరమైన ప్రాథమిక వైద్య సేవలు అందించారు. ఇదే సమయంలో అంబులెన్స్ పైలట్ జి. మహేష్ కూడా వాహనాన్ని సమర్థవంతంగా నడుపుతూ, సురక్షిత వాతావరణం కల్పించి తన వంతు బాధ్యతను విజయవంతంగా నిర్వహించారు. ప్రసవం పూర్తయిన వెంటనే తల్లి, నవజాత శిశువును కామారెడ్డి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించి వైద్యుల పర్యవేక్షణలో చేర్పించారు. వైద్యులు ఇద్దరి ఆరోగ్య పరిస్థితిని పరీక్షించి తల్లి, శిశువు క్షేమంగా ఉన్నట్లు వెల్లడించారు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఊపిరిపీల్చుకుని ఆనందం వ్యక్తం చేశారు. అత్యవసర సమయంలో ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా అంబులెన్స్‌లోనే సురక్షిత ప్రసవం నిర్వహించిన ఈఎంటీ ప్రశాంత్ కుమార్, పైలట్ జి. మహేష్‌ల సేవలను కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు, గ్రామ పెద్దలు ప్రశంసించారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు 108 అత్యవసర సేవలు ఒక వరంగా మారాయని, సమయానికి స్పందించే అంబులెన్స్ సిబ్బంది వల్ల ఎన్నో ప్రాణాలు రక్షించబడుతున్నాయని వారు పేర్కొన్నారు.

ప్రభుత్వం అందిస్తున్న ఉచిత అత్యవసర వైద్య సేవలు ప్రజలకు



చేరువ కావడంతో ప్రసూతి మహిళలు, ప్రమాద బాధితులు, అత్యవసర వైద్య సహాయం అవసరమైన వారికి సకాలంలో చికిత్స అందుతోందని ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. ఇటువంటి సంఘటనలు 108 సిబ్బంది అంకితభావం, సేవా దృక్పథానికి నిదర్శనంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

లక్ష్మాపూర్ సమీపంలో అంబులెన్స్‌లో జరిగిన ఈ సురక్షిత ప్రసవం స్థానికంగా చర్చనీయాంశంగా మారగా, తల్లి మరియు శిశువు క్షేమంగా ఉండటం పట్ల గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో అప్రమత్తంగా వ్యవహరించి ఇద్దరి ప్రాణాలను కాపాడిన 108 సిబ్బందికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఘటన అత్యవసర వైద్య సేవల ప్రాముఖ్యతను మరోసారి చాటిచెప్పింది.

# డీఎంహెచ్ఓగా బాధ్యతలు స్వీకరించిన డా. జె. వెంకటి

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్‌కు మర్యాదపూర్వక భేటీ

## పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు

**కామారెడ్డి, ప్రతినిధి జూన్ 08 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్ఓ)గా సోమవారం బాధ్యతలు స్వీకరించిన డా. జె. వెంకటి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు పూల మొక్కను అందజేసి తన కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్య ఆరోగ్య శాఖ తరఫున పూర్తి స్థాయిలో కృషి చేస్తానని డా. జె. వెంకటి పేర్కొన్నారు. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో



ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యంగా మాతా-శిశు సంక్షేమం, అంటువ్యాధుల నియంత్రణ, ప్రజారోగ్య పరిరక్షణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పనితీరును మరింత మెరుగుపరిచే దిశగా కృషి చేయాలని సూచించారు. ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రభుత్వ ఆరోగ్య పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు.

జిల్లా ప్రజారోగ్య రంగ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని కలెక్టర్ హామీ ఇవ్వగా, డా. జె. వెంకటి జిల్లా అభివృద్ధి లక్ష్యాల సాధనలో వైద్య ఆరోగ్య శాఖ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ మర్యాదపూర్వక భేటీ సందర్భంగా పలువురు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు,

# తిమ్మక్‌పల్లి గ్రామంలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ

**కామారెడ్డి రూరల్, జూన్ 08 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి మండలంలోని తిమ్మక్‌పల్లి గ్రామంలో ప్రత్యేక గ్రామసభను ఘనంగా నిర్వహించారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు, గ్రామ అవసరాల గుర్తింపు వంటి అంశాలపై ఈ గ్రామసభలో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల నుంచి వివిధ సమస్యలు, అవసరాలు, అభివృద్ధి సూచనలను తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని గ్రామ పంచాయతీ ప్రతినిధులు, అధికారులు హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని, ప్రతి కుటుంబం




గ్రామ ప్రగతికి తోడ్పడాలని సభలో పేర్కొన్నారు. గ్రామసభకు గ్రామ సర్పంచ్ గుర్రాల లక్ష్మి అధ్యక్షత వహించగా, ఉప సర్పంచ్ పరమేశ్వర్ ముఖ్యంగా పాల్గొన్నారు. వార్డు సభ్యులు లలిత, యాదగిరి, లక్ష్మి, స్వర్ణ, సురేష్, యాదయ్య తదితరులు గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను ప్రస్తావించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ప్రభుత్వ కార్యక్రమాల అమలు, గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై వివరించారు. అలాగే గ్రామ ప్రముఖులు రాజలింగం, శ్రీనివాస్, లింగం, నవీన్, సాయిలు తదితరులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ గ్రామాభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు. గ్రామసభలో అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, మహిళా సంఘాల సభ్యులు, యువకులు, రైతులు, వివిధ వర్గాల గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రజల సమస్యలను గ్రామస్థాయిలోనే గుర్తించి త్వరితగతిన పరిష్కరించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభలు గ్రామాల్లో మంచి స్పందన పొందుతున్నాయని పలువురు అభిప్రాయపడ్డారు. గ్రామ ప్రజల సూచనలు, అవసరాలను పరిగణనలోకి తీసుకుని గ్రామాభివృద్ధికి అవసరమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తామని గ్రామ పంచాయతీ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమం గ్రామ ప్రజల్లో ప్రభుత్వంపై మరింత విశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు గ్రామాభివృద్ధికి దోహదపడుతుందని వారు పేర్కొన్నారు.

# తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు ఆర్మీ( అగ్ని వీరు) ఎంపిక




**సిరికొండ, (ప్రజా జ్యోతి )జూన్ 8,** సిరికొండలోని పీఎంశ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ డ జూనియర్ అగ్ని వీర్ కళాశాలకు చెందిన ఇద్దరు మాజీ విద్యార్థులు భారత సాయుధ దళాల్లో 'అగ్నివీర్ (జనరల్ డ్యూటీ)' విభాగంలో ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మరియు సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

?2021-22 ఎస్.ఎస్.సి (ూాజ) బ్యాచ్‌కు చెందిన ఈ క్రింది విద్యార్థులు అగ్నివీర్‌లుగా ఎంపికై, దేశ సేవలో భాగస్వాములు కావడం మనందరికీ గర్వకారణం:

?రాపర్తి విజయ్,

?పిట్ల విక్రమ్,

?ఈ విద్యార్థుల విజయం వారి కుటుంబ సభ్యులకే కాకుండా, పాఠశాలలోని ప్రస్తుత విద్యార్థులకు ఎంతో స్ఫూర్తిదాయకం. క్రమశిక్షణ, పట్టుదల మరియు దేశభక్తి ఉంటే ఏదైనా సాధించవచ్చని వీరు నిరూపించారు.

?ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జి. రాజేష్ రెడ్డి గారు మాట్లాడుతూ, "మన పాఠశాల విద్యార్థులు దేశ రక్షణ విభాగంలో అగ్నివీర్‌లుగా ఎంపిక కావడం చాలా గర్వంగా ఉంది. వీరు తమ భవిష్యత్తులో మరిన్ని విజయాలను అందుకోవాలని, దేశానికి ఉత్తమ సేవలను అందించాలని కోరుకుంటున్నాము. వీరి కృషి వెనుక ఉన్న వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు అభినందనలు," అని తెలిపారు. ?పాఠశాల సిబ్బంది మరియు యాజమాన్యం ఎంపికైన విద్యార్థులకు వారి భవిష్యత్ ప్రయత్నాల్లో విజయం చేకూరాలని ఆకాంక్షించారు.

# కామారెడ్డి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఆహార భద్రత సలహా కమిటీ సమావేశం





**కామారెడ్డి ప్రతినిధి జూన్ 08. (ప్రజాజ్యోతి)** కలెక్టర్ అధ్యక్షతన సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి ఆహార భద్రత సలహా కమిటీ సమావేశం నిర్వహించారు. ఆహార భద్రత అధికారి జి. విక్రమ్ ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పాఠశాలలు మరియు రెసిడెన్షియల్ హాస్టళ్లలోని వంటవారు అందరూ తప్పనిసరిగా మంచి పరిశుభ్రత పద్ధతులు పాటించాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ఆహార భద్రత శాఖ, విద్యాశాఖ, సంక్షేమ శాఖ సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# నేరల్ తాండాలో గ్రామసభ

సమస్యల పరిష్కారానికి చర్యలు

**గాంధారి, జూన్ 08(ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని నేరల్ తాండాలో సోమవారం గ్రామసభ నిర్వహించారు. గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై చర్చించారు. గ్రామంలో తాగునీటి సమస్య, అంతర్గత రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ నిర్మాణం, వీధిదీపాల ఏర్పాటు,



పెన్షన్ల మంజూరు, కొత్త రేషన్ కార్డుల జారీ తదితర అంశాలను గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.రైతు బంధు, రైతు బీమా, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ తదితర సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. పథకాల అమలుపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ రవీందర్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, గ్రామస్తులు ప్రస్తావించిన ప్రధాన సమస్యలను రాబోయే మూడు నెలల్లో దశలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాథోడ్ నెహ్రూ, పంచాయతీ కార్యదర్శి, జీపీఓ, మిషన్ భగీరథ అధికారులు, ఫారెస్ట్ సిబ్బంది, పోలీసులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, అంగన్‌వాడీ సిబ్బంది, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు, యువజన సంఘాల ప్రతినిధులు, రైతులు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బంతీయ, తదితరులు పాల్గొన్నారు.

# గర్గుల్ గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక

ప్రత్యేక గ్రామసభ

గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యమే బలమైన పునాది

99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై విస్తృత చర్చ

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత



**కామారెడ్డి రూరల్, జూన్ 08 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలో సోమవారం ప్రత్యేక గ్రామసభను ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధి కార్యాచరణను రూపొందించడం, సమస్యలను గుర్తించి పరిష్కార మార్గాలను అన్వేషించడం ఈ సమావేశం ప్రధాన ఉద్దేశ్యంగా సాగింది.ఈకార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్, ఎంపీఓ త్రివేద్ హాజరై మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ద్వారా గ్రామాల అవసరాలను గుర్తించి వాటికి ప్రాధాన్యత క్రమంలో పరిష్కారం చూపేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలు తమ సమస్యలను గ్రామసభల ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. గ్రామ సర్పంచ్ చింతల దివ్య రవితేజ గౌడ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలను ప్రజల నుంచి స్వీకరించి కార్యాచరణ ప్రణాళికలో పొందుపరుస్తామని తెలిపారు. తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, విద్య, ఆరోగ్యం, విద్యుత్, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై గ్రామస్తుల అభిప్రాయాలను సేకరించి అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని చెప్పారు. డీసీసీ కార్యదర్శి రవితేజ గౌడ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సమిష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఏఎంసీ డైరెక్టర్ శంకర్ గౌడ్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి, గ్రామీణ మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. గ్రామ ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామసభలో గ్రామ ప్రజలు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా, వాటిని నమోదు చేసి దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. విద్య, ఆరోగ్యం, మహిళా సంక్షేమం, పోషకాహారం, పర్యావరణ పరిరక్షణ, గ్రామ పారిశుద్ధ్యం, ప్రభుత్వ పథకాల అమలు తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రవీణ్ కుమార్, జీపీఓ రవి, గ్రామ కార్యదర్శి శోభా, వార్డ్ సభ్యులు లింబాద్రి, రాజేష్ రెడ్డి, నరేష్‌తో పాటు ఇతర వార్డ్ సభ్యులు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, మహిళా సంఘాల సభ్యులు, పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్, వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామసభలో ప్రజల నుంచి వచ్చిన సూచనలు, అభిప్రాయాలు, సమస్యల ఆధారంగా గ్రామాభివృద్ధికి సంబంధించిన ప్రాధాన్య అంశాలను గుర్తించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం జరిగింది. ప్రజల సహకారంతో గర్గుల్ గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని అధికారులు, ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు.

# క్యాసంపల్లి గ్రామంలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ

గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యమే బలమైన పునాది

ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష -- ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు



**కామారెడ్డి రూరల్, జూన్ 8 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి మండలంలోని క్యాసంపల్లి గ్రామంలో సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ప్రత్యేక గ్రామసభను ఘనంగా నిర్వహించారు. గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమం, ప్రభుత్వ పథకాల అమలు, గ్రామ సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల కల్పన, విద్య, వైద్యం, వ్యవసాయ అభివృద్ధి వంటి అంశాలపై గ్రామసభలో విస్తృతంగా చర్చించారు. గ్రామసభకు హాజరైన ప్రజలు తమ సమస్యలు, అవసరాలు, గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై అధికారులకు వివరించారు. ప్రజల అభిప్రాయాలు, సూచనలను స్వీకరించిన అధికారులు వాటిని సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల సమగ్రాభివృద్ధి కోసం చేపట్టిన ఈ కార్యక్రమం గ్రామస్థాయిలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడమే కాకుండా అభివృద్ధి ప్రణాళికలను ప్రజల అవసరాలకు అనుగుణంగా రూపొందించేందుకు ఉపయోగపడుతుందని సభలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అడప శ్యామ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని అన్నారు. గ్రామసభలు ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్తంభాలుగా నిలుస్తాయని, గ్రామ ప్రజలు తమ సమస్యలను గ్రామసభల ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామాల రూపురేఖలను మార్చే కార్యక్రమమని, గ్రామంలో ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రకళ మాట్లాడుతూ గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పారిశుద్ధ్య చర్యలు, తాగునీటి సౌకర్యాలు, పచ్చదనం పెంపు, మురుగునీటి పారుదల, వీధి దీపాల నిర్వహణ తదితర అంశాలపై వివరించారు. ప్రజల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. సభలో గ్రామంలోని తాగునీటి సరఫరా, రోడ్ల మరమ్మతులు, పారిశుద్ధ్య నిర్వహణ, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి, విద్యా ప్రమాణాల పెంపు, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతం, ఆరోగ్య సేవల మెరుగుదల, వ్యవసాయ రంగ సమస్యలు, మహిళా సంఘాల అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాల కల్పన వంటి పలు అంశాలపై చర్చించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేసి ప్రతి విద్యార్థిని పాఠశాలలో చేర్పించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూచించారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు గ్రామంలో పోషకాహార లోపం నివారణ, గర్భిణీలు, బాలింతల ఆరోగ్య సంరక్షణ, చిన్నారుల సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. మహిళా సంఘాల సభ్యులు మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి చర్చించగా, వీవోఏలు, సీఏలు, ఏఎన్ఎంలు గ్రామాభివృద్ధిలో తమ పాత్రను వివరించారు. పోలీసు అధికారులు గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణ, సైబర్ నేరాలపై అవగాహన, యువత బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, పోలీసు అధికారులు, జీపీవోలు, మహిళా సంఘాల సభ్యులు, వీవోఏలు, సీఏలు, ఏఎన్ఎంలు, ఏఈవోలు, తేజస్విని సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు మరియు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అధికారులు పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి కోసం ప్రభుత్వం, అధికారులు, ప్రజలు కలిసి పనిచేస్తేనే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని సభలో పలువురు అభిప్రాయపడ్డారు. గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన లభించిన ఈ ప్రత్యేక గ్రామసభ విజయవంతంగా ముగిసింది.

# ఉప్పర్ పల్లి లో ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక

ప్రశాంతంగా గ్రామ సభ

గ్రామ అభివృధ్దే మా ధేయం సర్పంచ్ మల్లేశం

**బీబీపేట్ ప్రజా జ్యోతి జూన్** 8 బీబీపేట్ మండలం లోని ఉప్పర్ పల్లి గ్రామంలో సోమవారం రోజున రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా గ్రామ సభ గ్రామ సర్పంచ్ మమత మల్లేశం అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మమత మల్లేశం మాట్లాడుతూ గ్రామ ప్రజలనుండి వారి సమస్యలు తెలుసుకొని వాటి పరష్కారం కొరకు అధికారులతో చేర్చించి వాటిని తొందరలోనే తీరుస్తామని తెలియచేసారు. మరియు పారిశుధ్యం, ఆరోగ్యం, ఇందిరమ్మ ఇళ్లు విద్యుత్ తదితర సంక్షేమ పథకాల అమలు అంశాలపై గ్రామస్తుల అభిప్రాయాల సేకరించి ఇట్టి కార్యక్రమాలను వేగవంతం చేస్తామని తెలియ చేశారు. అనంతరం మండల అభివృద్ధి అధికారి పూర్ణ చంద్ర కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ రకాల సంక్షేమ పథకాలను ప్రజలకు వివరంగా తెలియజేశారు. ఇట్టి పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో




గ్రామ సర్పంచ్ మమతా మల్లేశం, మండల అభివృద్ధి అధికారి పూర్ణచంద్ర ఉదయ్ కుమార్, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, వివిధ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థుల నమోదు పెంపునకు బడిబాట కార్యక్రమం



**గాంధారి, జూన్ 08(ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని ముధోలి గ్రామంలో సోమవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు గ్రామంలో ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులను కలిసి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం తదితర సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకుని పిల్లల భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంఈవో శ్రీహరి, ప్రధానోపాధ్యాయుడు శరత్ చంద్ర, ఉపాధ్యాయులు కవిత, మానస, మహేందర్, సీఆర్పీ రామారావు పాల్గొన్నారు.

# పిస్కిల్ గుట్ట తాండలో 99 రోజుల ప్రణాళికలో భాగంగా గ్రామసభ




**గాంధారి, జూన్ 08(ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని పిస్కూల్ గుట్ట తాండ గ్రామపంచాయతీలో సోమవారం 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ బాదవత్ రేనబాయి-రాములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో గ్రామాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారంపై చర్చించారు.గ్రామానికి సంబంధించిన పారిశుధ్యం, ప్రజారోగ్యం, రోడ్డు భద్రత, పింఛన్ల పంపిణీ, సంక్షేమ పథకాల అమలు, రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి, విద్య, యువత-క్రీడలు, మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అధికారులు సూచించారు.ఈ సందర్భంగా బడిబాట కార్యక్రమంపై ప్రత్యేకంగా చర్చించారు. గ్రామంలోని విద్యార్థులందరినీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ విద్యను సద్వినియోగం చేసుకోవాలని గ్రామసభలో తీర్మానించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాందాస్, స్పెషల్ ఆఫీసర్ (ఏఈ) వంశీకృష్ణ, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజ్‌కుమార్, శేఖర్, పంచాయతీ కార్యదర్శి జ్యోతిశ్రీ, వార్డు సభ్యులు బులి జగన్, కోమణి భవసింగ్, మాజీ ఉప సర్పంచ్ సురేందర్, అంగన్‌వాడీ టీచర్ స్రవంతి, ఏఎన్ఎం వనిత, ఆశా వర్కర్ సంగీత తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా గ్రామ సభ




**బీబీపేట్ ప్రజా జ్యోతి జూన్ 8** బీబీపేట మండలం లోని జనగామ గ్రామంలో సోమవారం రోజున గ్రామ సర్పంచ్ మట్ట శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. గ్రామ సర్పంచ్ మట్ట శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కి అవసరమైన ప్రతి పాదనాలను ప్రజల నుండి స్వీకరించి కార్యాచరణ లో అమలు పరుస్తామని తెలియచేసారు. పారిశుధ్యం, విద్య, ఆరోగ్యం,ఇందిరమ్మ ఇళ్లు, విద్యుత్, తదితర సంక్షమ పథకాల అమలు అంశాలపై గ్రామస్థుల యొక్క అభిప్రాయాలను సేకరించి కార్యక్రమాలను వేగవంతం చేస్తామని తెలియ చేశారు.ఎస్ ఐ మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, అలాగే హెల్మెట్, మరియు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని,సూచించారు. మరియు యువత మద్యం మరియు గంజాయి లంటి వాటికీ అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని వివరించారు.అలాగే సైబర్ నేరాలపై అవగాహన కలిగించారు.ఇట్టి కార్యక్రమం లో సర్పంచ్ మట్ట శ్రీనివాస్, ఉప సర్పంచ్ పాత రవి. మండల రెవిన్యూ అధికారి గంగా సాగర్, గ్రామ సెక్రెటరీ రవి,వివిధ వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, పుర ప్రముఖులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్నదాతలకు ముఖ్యమంత్రి రేవంత్ శుభాకాంక్షలు

**హైదరాబాద్ :** వానాకాలం వ్యవసాయానికి శ్రీకారం చుట్టే మృగశిర కార్తె ప్రారంభమవుతున్న ఈ శుభ సందర్భంలో అన్నదాతలందరికీ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. వ్యవసాయం పండుగగా, తొలకరి పలకరింపు రైతులు, రైతు కూలీల ఇళ్లల్లో ఆనందోత్సాహాలు నింపాలని ఆకాంక్షించారు. వాతావరణ శాఖ, రాష్ట్ర వ్యవసాయ శాఖ సూచనలను పరిగణలోకి తీసుకుని రైతులు పంటలకు సిద్ధం కావాలని సూచించారు. వాతావరణ పరిస్థితుల్లో వేగంగా వస్తున్న మార్పులు, కొన్ని ప్రాంతాల్లో సాధారణం కన్నా తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ ముందస్తు అంచనాలను దృష్టిలో పెట్టుకుని ఖరీఫ్ సాగుకు సిద్ధం కావాలని ముఖ్యమంత్రి రైతాంగాన్ని కోరారు. కొన్ని పరిమితమైన పంటల సాగుపైన దృష్టి సారించడం వల్ల పప్పుధాన్యాలు, వేరుశనగ, పెసలు, మినుములు, నువ్వులు వంటి పంటలను దిగుమతి చేసుకోవలసిన పరిస్థితులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి సమస్యలను అధిగమించడంతో పాటు వరుసగా ఒకే పంటను సాగు చేయడం వల్ల నేల సారం తగ్గి తెగుళ్ల సమస్యలు కూడా పెరుగుతున్నాయని, వ్యవసాయ శాఖ సూచనలకు అనుగుణంగా పంట

# గ్రేటర్‌లో టీడీపీ పోటీ...

**హైదరాబాద్ :** ఎన్నికల్లో టిడిపి పోటీ చేసేందుకు సమాయత్తం అవుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా బీజేపీని ఉద్దేశించి టిడిపి అక్కడ యాక్టివ్ అయ్యేందుకు అన్ని సన్నాహాలు చేసుకుంటున్నట్లు సమాచారం. తెలంగాణలో తెలుగుదేశం పార్టీలో పని చేసిన నేతలంతా ఇప్పుడు చంద్రబాబుకు టచ్ లోకి వస్తున్నట్లు సమాచారం. పార్టీని యాక్టివ్ చేస్తే చేరేందుకు సిద్ధంగా ఉన్నామని వారు తమ ప్రతిపాదనను చంద్రబాబు ఎదుట పెట్టినట్లు ప్రచారం సాగుతోంది. అయితే మారిన పరిస్థితుల నేపథ్యంలోనే తెలంగాణపై ఫుల్ ఫోకస్ పెట్టారట చంద్రబాబు. ప్రస్తుతం అక్కడ పార్టీకి నాయకత్వం లేదు కానీ.. క్యాడర్ ఇప్పటికీ కొనసాగుతోంది. టిడిపి అభిమానులు కూడా ఎక్కువే. గ్రేటర్ తో పాటు సెటిలర్స్ ఉన్న జిల్లాలు చాలా ఉన్నాయి. అటువంటి చోట్ల మాత్రం టిడిపి పేరు ప్రముఖంగా వినిపిస్తూనే ఉంటుంది. మొన్న తెలంగాణలో పర్యటనకు వచ్చారు ప్రధాని నరేంద్ర మోడీ. దాదాపు పదివేల కోట్ల రూపాయల నిర్మాణాలకు సంబంధించి హైదరాబాదులో శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు తో పాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇంటికి వెళ్లారు. చంద్రబాబుతో అయితే గంటల తరబడి చర్చించారు. అయితే దీని వెనుక భారీ వ్యూహం ఉన్నట్లు అప్పట్లోనే వార్తలు వచ్చాయి. ఏపీలో ఎన్డీఏ కూటమి నడుస్తోంది మూడు పార్టీలతో. తెలంగాణలో సైతం మూడు పార్టీలు ఏకతాటి పైకి వస్తే బాగుంటుంది అనే అభిప్రాయం ఉంది. అయితే గతంలో మాదిరిగా ప్రత్యేక రాష్ట్ర భావన లేదు. ఇప్పుడు అంతా అభివృద్ధి అజెండాగా సాగుతోంది తెలంగాణ రాజకీయం. తెలుగుదేశం పార్టీని యాక్టివ్ చేసేందుకు ఇదే సరైన సమయం అని చంద్రబాబు భావిస్తున్నట్లు తెలుస్తోంది. కేంద్ర పెద్దల ఆదేశాలతో గ్రేటర్ ఎన్నికల్లో మూడు పార్టీల మధ్య పొత్తు ఉండబోతుందనేది ఒక అంచనాతెలుగుదేశం పార్టీకి తెలంగాణలో బలమైన కేడర్ ఉంది. ఎందుకంటే ఆ పార్టీ పుట్టింది తెలంగాణలో. ఎన్టీఆర్ బలమైన పునాదులు ఏర్పాటు చేశారు. అవి తెలంగాణలో ఎక్కువగా నాటుకున్నాయి కూడా. మధ్యలో ప్రత్యేక రాష్ట్రం



వాదంతో తెలుగుదేశం కాస్త ఇబ్బంది పడింది. ప్రతి దానికి చంద్రబాబు బూచి ని చూపించి రాజకీయం చేశారు. ప్రత్యేక రాష్ట్రం సిద్ధించి పుష్కరకాలం దాటుతున్న క్రమంలో క్రమేపి ప్రాంతీయ వాదం బలహీనపడుతోంది. అభివృద్ధి మంత్రం పతాక స్థాయికి చేరుకుంటుంది. అందుకే ఏపీ మాదిరిగా తెలంగాణలో సైతం ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు కలిసి నడుస్తాయన్న ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో ప్రస్తుతం అన్ని పార్టీల్లో ఉన్న నాయకులు ఎక్కువగా టిడిపి నుంచి వెళ్లిన వారి. గులాబీ పార్టీలో అయితే ఆ పార్టీ బాస్ కెసిఆర్ నుంచి దిగువ స్థాయి కేడర్ వరకు అంతా టిడిపి దే. కాంగ్రెస్ పార్టీలో కూడా మెజారిటీ నాయకత్వం టిడిపి నుంచి వెళ్ళింది. అయితే ఇప్పుడు గులాబీ పార్టీ పరిస్థితి బాగా లేకపోవడంతో.. ఆ పార్టీలో ఉన్న పూర్వపు టిడిపి నేతలు అంతా పూర్వాశ్రమం వైపు ఆశగా ఎదురు చూస్తున్నారట. తెలంగాణలో తెలుగు దేశం పార్టీని యాక్టివ్ చేస్తే చేరేందుకు సిద్ధమవుతున్నారట. ఇప్పటికే చంద్రబాబుకు చాలామంది టచ్లోకి వచ్చారట. సరైన సమయం చూసి చెబుతానని బాబు చెప్పారట. చూడాలి మరి ఈ ప్రచారంలో నిజం ఎంత ఉందో

# యారన్.. యాతన..

## సిరిసిల్లలో కాకుండా వేములవాడలో నూలు డిపో!

**రాజన్న సిరిసిల్ల :** కాంగ్రెస్ పాలనలో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ ఆగమవుతున్నది. బతుకమ్మ చీరలను బంద్ పెట్టిన ప్రభుత్వం, ఇప్పుడు నూలు అందించడంలోనూ నిర్లక్ష్యం చూపుతున్నది. వస్త్ర పరిశ్రమకు కేంద్రమైన సిరిసిల్లలో కాకుండా.. వేములవాడలో టెస్కో ఆధ్వర్యంలో యారన్ డిపో (నూలు బ్యాంక్) ఏర్పాటు చేయడంతో అనుకున్న లక్ష్యం నెరవేరడం లేదు. యారన్ సమయానికి అందివ్వక పోవడంతోపాటు ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో వస్త్రోత్పత్తి నిలిచిపోతున్నది. దీంతో వస్త్రోత్పత్తిదారులు, మ్యాక్స్ సొసైటీల నిర్వాహకులు ఇబ్బందులు పడాల్సి వస్తున్నది. దీని ప్రభావం నేతన్నలపై పడి ఉపాధి దెబ్బతింటున్నది. తాజా తెలుగు వార్తలు

**కాంగ్రెస్ హయాంలో అందని యారన్**

నేతన్నలున్న సిరిసిల్లలో కాకుండా ప్రభు త్వ విప్ ఆది శ్రీనివాస్ నియోజకవర్గం వేములవాడలో ప్రభుత్వం యారన్ డిపో ఏర్పాటు చేసింది. మరమగ్గాలు, చేనేత సహకార సంఘాల కోసం పెట్టిన ఈ డిపోను టెస్కో నిర్వహిస్తున్నది. దీన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించడం గమనార్హం. ప్రభుత్వ ఆర్డర్లకు 10 శాతం చెల్లింపుతో, 90శాతం క్రెడిట్‌పై యార న్ అందించడం ఈ డిపో ఉద్దేశం. 90శాతం క్రెడిట్‌ను బిల్లులు విడుదలయ్యాక, వాటిని ఆ బిల్లులో కట్ చేసుకొని, మిగతా బిల్లులను నే తన్నలకు చెల్లించాలి. డిపోను వేములవాడలో ఏర్పాటు చేయడం, సకాలంలో యారన్ ఇవ్వకపోవడంతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ మ్యాక్స్ సొసైటీ నిర్వాహకులు, యజమానులు, ఆసాములు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. యారన్ కోసం డీడీలు కట్టి వేచిచూడాల్సి వ స్తున్నదని, రవాణా భారం అదనంగా పడుతున్నదని వాపోతున్నారు. నూలు సాయం సమయానికి అందక, బయట అధిక ధరలు పెట్టలేక ఆర్డర్ల వస్త్రోత్పత్తికి తీవ్ర విఘాతం కలుగుతున్నదంటున్నారు. పెట్టుబడి సైతం లేక ఆసాములకు లబ్ధి చేకూరకుండా పోతున్నదని వి చారం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వ అప్పులు

**నిలిచిన వస్త్రోత్పత్తి**

ప్రభుత్వ ఆర్డర్లు ఖరారయ్యాక టెస్కో ఆధ్వర్యంలో నూలు కొనుగోలుకు టెండర్లు పిలుస్తారు. అందులో అవకాశం దక్కించుకున్న సంస్థల ప్రతినిధులు మాత్రమే యారన్ డిపోకు నూలు సరఫరా చేస్తున్నారు. వస్త్రోత్పత్తిదారులు తయారు చేసిన వస్త్రాన్ని టెస్కోకు అందిస్తే, యారన్ 90 శాతం బిల్లును మినహాయించుకొని మిగతా డబ్బులను తిరిగి చెల్లిస్తుంది. ఇప్పటివరకు ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతోపాటు ఇటీవల మళ్లీ ఇందిర మహిళా శక్తి చీరల ఆర్డర్లు



ఇచ్చినప్పటికీ యారన్ ఇవ్వకపోవడంతో చీరల తయారీ నిలిచిపోయింది. మే నెలలో ఆర్డర్లు ఇచ్చిన సర్కార్ జూలై 31వరకు గడువు ఇచ్చింది. ఇప్పటివరకు సరిపడా నూలు అందకపోవడంతో వస్త్రోత్పత్తిదారులు, మ్యాక్స్ సొసైటీల నిర్వాహకులు దిక్కులు చూస్తున్నారు. ఇదిలావుండగా యారన్ డిపోలో యారన్ కిలోకు అధికంగా రూ.30 వరకు ధర ఉండటంతో కొందరు యజమానులు ఇతర మార్కెట్లలో కొనుగోలు చేసి వస్త్రోత్పత్తి చేస్తున్నారు. కానీ, చిన్న, మధ్య తరహా ఆసాములు యారన్ అందక చీరల తయారీని చేయలేకపోతున్నారు. నూలు బ్యాంక్ ఏర్పాటు చేసినప్పటికీ సిరిసిల్ల నేతన్నలకు ఎలాంటి ఉపయోగం లేకపోవడంతో యారన్ బ్యాంక్ నిరుపయోగంగా మారింది. ప్రభుత్వ ఆర్డర్లకే యారన్ డిపో నుంచి నూలు అందించాల్సి ఉన్నా.. అది కూడా అందుబాటులో లేదు. బహిరంగ మార్కెట్‌లో యారన్ రేటు అమాంతం పెరుగడం, యారన్ డిపో నుంచి నూలు అందకపోవడంతో వస్త్రోత్పత్తి ముందుకు సాగడం లేదు.

**కేసీఆర్ హయాంలో సిరులఖిల్లాగా..**

కేసీఆర్ పాలనలో అప్పటి చేనేత, జౌళిశాఖ మంత్రి కేటీఆర్ కృషితో సిరిసిల్ల సిరులఖిల్లాగా మారింది. ఎన్నో సంక్షేమ పథకాలు, రుణాలు, చేతినిండా పనితో నేతన్నలకు భరోసా దొరికింది. ప్రభుత్వ ఆర్డ ర్లు, బతుకమ్మ చీరల తయారీతో వస్త్ర పరిశ్రమ కళకళలాడింది. బతుకమ్మ చీరలకు సైతం నేతకార్మికులకు 10శాతం యారన్ సబ్సిడీని అందించింది. కార్మికుడు నేసిన ప్రతిమీటర్ బట్టకూ రూ.1.42 పైసలు అందించి అండగా నిలిచింది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి మారింది. ప్రభుత్వం నేతన్నలపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నది. వచ్చీ రాగానే కేటీఆర్‌పై అక్కసుతో ప్రభుత్వ ఆర్డర్లు, బతుకమ్మ చీరల తయారీని నిలిపివేసింది. ఏడాదిన్నరపాటు పనులు లేక తీవ్ర ఇబ్బందుల్లో పరిశ్రమ సంక్షోభంలో చిక్కింది. ఆర్థిక ఇబ్బందులు, చేతినిండాపనులు లేకపోవడంతో సుమారు 15 మంది నేతకార్మికులు సైతం ఆత్మహత్యలు చేసుకున్నారు. ఈ పరిస్థితుల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కార్మిక సంఘాల నాయకులు ఒత్తిడి, నేతల ఆందోళనలతో ప్రభుత్వం అనివార్యంగా అరకొర ఆర్డర్లు ఇచ్చింది. ఇందిరా మహిళా శక్తి ఆర్డర్లు అందించింది. రూ.50 కోట్ల కార్పస్ ఫండ్‌తో ప్రభుత్వ ఆర్డర్లకు నూలు సాయం అందించేందుకు 2024 నవంబర్‌లో వేములవాడలో తెలంగాణ రాష్ట్ర చేనేత, మరమగ్గాల పారిశ్రామికుల సహకార సంఘం లిమిటెడ్ (టెస్కో) ఆధ్వర్యంలో యారన్ డిపోను సైతం ఏర్పాటు చేసింది. ఏడాది గడిచిందో లేదో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఇచ్చిన ప్రభుత్వ ఆర్డర్లను రద్దు చేసింది. కమీషన్లకు కక్కుర్తిపడి టెండర్ల ద్వారా వస్త్రాల సేకరణ చేసేందుకు మొగ్గుచూపింది. ఇటీవలే మళ్లీ రెండో విడత ఇందిరా మహిళ శక్తి చీరల తయారీ ఆర్డర్లను ఇచ్చింది. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఇచ్చిన ఆర్డర్లకు యారన్ డిపో నుంచి నూలు అందక, చీరల తయారీ సందిగ్ధంలో పడింది. మొదటి విడత అందించిన చీరల తయారీ ఈ ఏడాది జూలై 31 వరకు పూర్తి చేయాల్సి ఉన్నా నూలు సాయం అందక ఉత్పత్తి ముందుకుసాగడం గగనంగా మారింది.

## బడిలో అడ్మిషన్ తీసుకున్న వారికి మొక్క అందజేత.. పిట్టల ఎల్లయ్యపల్లెలో వినూత్నంగా బడిబాట

**ఓదెల :** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం పిట్టల ఎల్లయ్య పల్లె గ్రామంలో సోమవారం బడిబాట కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు వినూత్నంగా నిర్వహించారు. ఇక్కడ గ్రామంలో ఇంటింటికి తిరిగిన ఉపాధ్యాయులు బడిలో చేర్పించిన విద్యార్థి తల్లిదండ్రులకు ఒక మొక్కను బహుకరించారు. ఇందువల్ల ప్రభుత్వ బడి బలోపేతం అవడంతో పాటు ఇంటిలో పచ్చని మొక్క ఆహ్లాదంగా ఉండటంతో చక్కని గాలి దొరకనుందన్నారు. ఈ వినూత్న కార్యక్రమంతో ఇక్కడి ఉపాధ్యాయులు ముందుకు వెళ్లడాన్ని పలువురు అభినందిస్తున్నారు. గ్రామస్తులో కూడా హర్షం వ్యక్తమవుతోంది. బడిబాటలో భాగంగా బడీడు పిల్లల ఇండ్లను సందర్శించి ప్రీ ప్రైమరీ నుండి ఐదో తరగతి వరకు అడ్మిషన్స్ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తౌటం సంతోష్, ఉపాధ్యాయురాలు సుమలత, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## నిలోఫర్‌లో వైద్యులు నిరసన

**హైదరాబాద్ :** నిలోఫర్ ఆస్పత్రిలో పీజీ వైద్యుడిపై రోగి సహాయకుడి దాడి చేయడాన్ని నిరసిస్తూ, పీజీ వైద్యులు విధులు బహిష్కరించి ఆందోళనకు దిగారు. మూడు రోజులక్రితం డాక్టర్స్ పై దాడి జరిగినా అధికారులు, పోలీసులు పట్టించుకోలేదని వారన్నారు. పిజి విద్య విద్యార్థులపై రోగి సహాయకులు దాడి చేయడాని నిరసిస్తూ...దాడి చేసిన నిందితులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. శ్వాస సంబంధిత వ్యాధితో బాధపడుతున్న బాలికను ఆసుపత్రికి తీసుకొచ్చారు. వచ్చిన మొదటి రోజునుండి బాలిక తాలూకు కుటుంబసభ్యులు ఐసీయూలో పదుల సంఖ్యలో వచ్చి తీవ్ర ఇబ్బందులు పెట్టారు. శని వారం అర్ధరాత్రి రోగి సహాయకుడు ఐసీయూలోకి వచ్చి వాగ్వాదం చేసి డాక్టర్ పై రోగి సహాయకుడు దాడికి దిగారు. వెంటనే స్పీఎఫ్ పోలీసులకు పిర్యాదు చేసారని అన్నారు. ఎస్పిఎఫ్ పోలీసులు డాక్టర్స్ కు కాకుండా దాడికి పాల్పడిన వారికే మద్దత్తు పలకడానికి పిజి వైద్యులు తీవ్రంగా ఖండించారు నాంపల్లి పోలీసులకు పిర్యాదు చేసిన ...అప్పటికి పోలీసులు పట్టించుకోకపోవడం తో పిజి వైద్యులు వీధులు బహిష్కరించి ఆందోళ చేపట్టారు.

## బోల్లారం లో చైన్ స్నాచింగ్

**మేడ్చల్ :** బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో తెల్లవారుజామున చోరీ కలకలం రేపింది. చింతల బజార్ గంగపుత్ర సంఘం వెనుక కాలనీలో ఘటన జరిగింది. ఇంటి ముందు వాకిలి ఊడుస్తున్న మహిళపై దుండగుడి దాడి జరిగింది. ముఖంపై మత్తు పౌడర్ చల్లి బంగారు పుస్తెలతాడు అపహరణ జరిగింది. బాధితురాలు రాంప్రసాద్ భార్య.. సుమారు 7 తులాల బంగారం చోరీ అయింది. సమాచారం అందుకున్న వెంటనే బొల్లారం పోలీసులు ఘటనాస్థలికి చేరుకున్నారు. సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా దుండగుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## తమను దూషించిన వారు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి.

**కార్మికులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి.**

**లేనిపక్షంలో రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాం.**

తమను దూషించిన సెంట్రింగ్ కార్మిక సంఘాల పై చర్యలు తీసుకోవాలంటూ మేడ్చల్ జిల్లా ఘట్కేసర్‌లో భవన నిర్మాణ కార్మికులు, మేస్త్రీల సంఘం ఆధ్వర్యంలో ఆగ్రహం వ్యక్తమైంది. పోచారం పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో కార్మికులు సోమవారం భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. నిర్మాణ రంగంలో రక్తాన్ని చెమటగా మార్చే కార్మికులను దళారీలు, మోసగాళ్లు అంటూ సెంట్రింగ్ కార్మిక సంఘాలు చేసిన అనుచిత వ్యాఖ్యలపై కార్మిక లోకం భగ్గుమంది. భవన నిర్మాణ కార్మికుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడితే సహించేది లేదని మేస్త్రీల సంఘం నేతలు హెచ్చరిస్తున్నారు. ఘట్కేసర్ సర్కిల్, 8వ డివిజన్ పోచారం పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో సోమవారం ఉదయం నుంచే వాతావరణం వేడెక్కింది. తమను దుర్భాషలాడిన సెంట్రింగ్ సంఘాల వారికి వ్యతిరేకంగా కార్మికులు రోడ్లపైకి వచ్చి భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గృహకల్ప కాలనీ భవన నిర్మాణ కార్మికులు, మేస్త్రీల సంఘం అధ్యక్షుడు తిరుమలయ్య మాట్లాడుతూ... రాత్రింబవళ్లు కష్టపడి భవనాలు నిర్మించే కార్మికులను కొందరు నోటికొచ్చినట్లు దూషించడం దారుణమన్నారు. ఈ నిరసన కేవలం కాలనీకే పరిమితం కాదని, రాష్ట్ర రాజధాని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న మహా ధర్నాకు మద్దతుగా ఈ ర్యాలీ చేపట్టామని నేతలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మేస్త్రీల సంఘం పెద్దలు, కార్మిక సంఘాల నేతల సూచనల ప్రకారం... న్యాయం జరిగే వరకు వెనకడుగు వేసే ప్రసక్తే లేదని, అవసరమైతే నిర్మాణ పనులన్నింటినీ బంద్ చేసి నిరసనను ఉధృతం చేస్తామని కార్మిక నేతలు ఘాటుగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అవునా నిర్మాణ కార్మికుల మేస్త్రి సంఘం ఉపాధ్యక్షుడు కీల భాస్కర్, ప్రధాన కార్యదర్శి మద్దూరి శ్రీను, కోశాధికారి ఈ. ఉపేందర్, ప్రచార కార్యదర్శి ఎం. శేఖర్ మరియు కమిటీ సలహాదారులు ఎస్.కె. ఆలీ భాయ్, సైదులు, డి.వి. కృష్ణ మరియు భవన నిర్మాణ కార్మికులు మేస్త్రిలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అత్యాధునిక సౌకర్యాలతో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

లోయర్ ట్యాంక్‌బండ్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవన్ ప్రాంగణంలో అత్యాధునిక సౌకర్యాలతో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఈ ప్రాజెక్టు కోసం ప్రభుత్వం రూ.110 కోట్లు కేటాయించగా, అందులో తొలి విడతగా రూ.50 కోట్లు విడుదల చేసినట్లు వెల్లడించారు. సోమవారం అంబేద్కర్ భవన్‌ను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక అలాతో కలిసి పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. సెల్లార్, గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు పది అంతస్తుల్లో నిర్మించనున్న ఈ నాలెడ్జ్ సెంటర్ నిరుపేద విద్యార్థులకు ఉన్నత స్థాయి శిక్షణ అందించే కేంద్రంగా రూపుదిద్దుకుంటుందని భట్టి తెలిపారు. ఇందులో శిక్షణ తరగతులు, ఆధునిక డిజిటల్ లైబ్రరీ, వివిధ దేశాల నుంచి వచ్చే ప్రతినిధులతో సెమినార్లు, చర్చా కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులు, యువతకు విజ్ఞానాన్ని పంచుతామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలోనూ అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లను ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆయన పేర్కొన్నారు. సామాజికంగా వెనుకబడిన వర్గాల విద్యా, ఉపాధి అవకాశాల విస్తరణకు ఈ కేంద్రాలు దోహదపడతాయని అన్నారు. అదే విధంగా, నింబోలి అడ్డలోని ఎస్సీ హాస్టల్‌ను ఆధునికీకరిస్తున్నామని, దానికి "బాబు జగ్జీవన్ రామ్ భవన్"గా నామకరణం చేయనున్నట్లు డిప్యూటీ సీఎం వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## శంకర విద్యాలయ స్కూల్ తొలగించాలి.

శక్తి సాయి నగర్ లో శంకర విద్యాలయ స్కూల్ ఏ యూనిట్ ఆఫ్ శాండిల్య ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్కూల్ ను తక్షణమే కాలనీ నుంచి తొలగించాలని శక్తి సాయి నగర్ కాలనీవాసులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఉదయం శంకర విద్యాలయ స్కూల్ ఎదుట కాలనీవాసులు పెద్ద ఎత్తున చేరి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు కాలనీవాసులు మాట్లాడుతూ గత ఆరు నెలల నుంచి స్కూలు ఇక్కడ ఏర్పాటు చేయొద్దని పోరాటాలు చేస్తున్నామని గుర్తు చేశారు. ఈ క్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారి డీఈఓ, మండల అధికారి ఎంఈఓ కు సైతం ఫిర్యాదులు చేసినట్లు వివరించారు. తాము ఎన్ని ఫిర్యాదు చేసినా కూడా అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. స్కూల్ ని ఇక్కడ ఏర్పాటు చేయడం వల్ల కాలనీవాసులకు పెద్ద ఎత్తున ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాపోయారు. కాలనీలో రెసిడెన్షియల్ అనుమతి తీసుకొని నిర్మించిన భవనంలో కమర్షియల్ గా స్కూల్ ఏర్పాటు చేయడం కూడా చట్ట విరుద్ధమని దీనిపైన కూడా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే స్కూలును కాలనీ నుంచి తీసివేయాలని లేనియెడల పెద్ద ఎత్తున కాలనీవాసులు అందరం నిరసన కార్యక్రమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

## నిరుద్యోగులతో చెలగాటమాడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**హైదరాబాద్ :** సిపిఎం ఆధ్వర్యంలో రెండు రోజుల యువజన సమ్మేళనం జరగనుంది. ఈ నెల 16, 17 తేదీల్లో కొత్తపేటలోని బాబు జగ్జీవన్ రామ్ హాలులో యువజన సమ్మేళనం జరగనుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. కక్రోజ్ పార్టీ పేరుతో యూత్ నిరసన వ్యక్తం చేస్తుంది. ఈ సమ్మేళనంలో యువజన సమస్యలపై చర్చించడంతోపాటు భవిష్యత్తు కార్యచరణ. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువత భవిష్యత్ పై దృష్టి పెట్టటడంలేదు. ప్రభుత్వం రంగంలో 60లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. ఏడాదికి 2లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఇవ్వలేదు. ప్రభుత్వ రంగ సంస్థలు ప్రయివేటు పరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయి. రైల్వేస్ లో 10లక్షల ఖాళీలు ఉన్నాయి. రాజీవ్ యువ వికాసం ప్రకటించి దానికి నిధులు కేటాయించటం లేదు. నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయి. ఎస్సీ ఎస్టీసంక్షేమం నిర్వీర్యం అయ్యాయని ఆయన ఆరోపించారు..

## గీతు మోహన్‌దాస్ యాక్షన్ అవతార్.. యశ్ టాక్సిక్ బీటీఎస్ వీడియో అదిరిందంతే



కన్నడ, తెలుగు పాన్ ఇండియా ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో ఒకటి టాక్సిక్ ట్యాగ్‌లైన్‌తో వస్తోన్న ఈ చిత్రంలో కన్నడ స్టార్ హీరో యశ్ లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు. యశ్ 19వ చిత్రంగా వస్తోన్న టాక్సిక్‌కు పాపులర్ యాక్టర్ కమ్ డైరెక్టర్ గీతు మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. సినిమా అప్‌డేట్ కోసం ఎదురుచూస్తున్న వారికి అదిరిపోయే వార్తను గ్లింప్స్ రూపంలో అందించారు మేకర్స్.తెలుగు వార్తలు గీతు మోహన్ దాస్‌కు బర్త్ డే విషెస్ తెలియజేస్తూ డైరెక్టర్‌గా ఆమెలోని యాక్షన్ అవతార్‌ను ప్రేక్షకులకు చూపిస్తూ బీటీఎస్ వీడియోను షేర్ చేశారు. యశ్ అండ్ టీంపై వచ్చే స్టైలిస్ యాక్షన్ ఎపిసోడ్‌ను ఎలా డిజైన్ చేసిందో బీటీఎస్‌వీడియో హింట్ ఇచ్చేస్తుంది. గీతు మోహన్ దాస్ సెట్స్‌లో యాక్షన్ సీన్లను వివరిస్తున్న తీరు టాక్సిక్‌లో యశ్‌లోని నయా స్టైలిష్ అవతార్‌ను చూపించబోతున్నట్టు అర్థమవుతోంది. మొత్తానికి గ్లోబల్ బాక్సాఫీస్‌ను షేక్ చేయాలని గట్టిగానే ఫిక్సయినట్టు తాజా వీడియో చెబుతోంది. ఈ మూవీని కేవీఎన్ ప్రొడక్షన్స్‌పై వెంకట్ కే నారాయణ తెరకెక్కిస్తున్నారు. లేడీ సూపర్ స్టార్ నయనతార, కియారా అద్వానీ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు.టాక్సిక్ చిత్రంలో బాలీవుడ్ భామలు హ్యూమా ఖురేషి, టారా సుటారియా కీ రోల్స్‌లో నటిస్తుండగా.. అక్షయ్ ఒబెరాయ్ మరో కీలక పాత్ర పోషిస్తున్నాడు. కేజీఎఫ్ ఫ్రాంఛైజీ తర్వాత యశ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న సినిమా కావడంతో ఈ ప్రాజెక్టుపై అంచనాలు భారీగానే ఉన్నాయి.

## ఆగస్టు 7న 'కొరియన్ కనకరాజు' రిలీజ్? వరుణ్ తేజ్ మూవీపై ఆసక్తి పెంచుతున్న కొత్త అప్‌డేట్స్!




మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా దర్శకుడు మేర్లపాక గాంధీ తెరకెక్కిస్తున్న క్రేజీ ఎంటర్‌టైనర్ 'కొరియన్ కనకరాజు'పై ప్రేక్షకుల్లో రోజురోజుకూ ఆసక్తి పెరుగుతోంది. వినూత్నమైన కాన్సెప్ట్‌తో రూపొందుతున్న ఈ చిత్రం ఇప్పటికే విడుదలైన టీజర్, ప్రమోషనల్ కంటెంట్‌తో మంచి బజ్‌ను సొంతం చేసుకుంది. ఇప్పుడు ఈ సినిమాకు సంబంధించిన తాజా అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సినీ వర్గాల సమాచారం ప్రకారం, 'కొరియన్ కనకరాజు' చిత్రాన్ని 2026 ఆగస్టు 7న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అధికారిక ప్రకటన రావాల్సి ఉన్నప్పటికీ, ప్రస్తుతం ఈ రిలీజ్ డేట్ ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. అంతేకాకుండా జూన్ మూడో వారంలో ఈ చిత్రానికి సంబంధించిన మరో ప్రత్యేక గ్లింప్స్‌ను విడుదల చేసే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించగా, కొత్త గ్లింప్స్‌తో సినిమాపై మరింత ఆసక్తి పెంచాలని చిత్రబృందం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ సరసన యువ నటి రితికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తోంది. తాజా తరం ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా కామెడీ, యాక్షన్, ఎమోషన్ అంశాల సమ్మేళనంగా సినిమా రూపొందుతున్నట్లు టాక్ వినిపిస్తోంది.



## చిత్ర పరిశ్రమలో ఇంకా వివక్ష ఉంది.. కాజల్ షాకింగ్ కామెంట్స్

అందం, ఐశ్వర్యం, ఆనందం, ఆసక్తి, ఆకర్షణ, నిరాకరణ, సంతృప్తి, అసంతృప్తి, ఆవేదన అన్నీ కలగలిపిన పరిశ్రమ సినిమా. ఇక్కడ ప్రతిభ, అదృష్టాలను పరీక్షించుకుని ఉన్నంత స్థాయికి చేరుకున్న వారు ఎందరో. తమ కలలను పండించుకోవడానికి నిరంతరం శ్రమిస్తున్నా వారు ఉన్నారు. అదే సమయంలో వివక్ష గొంతెత్తే వారు ఉంటూనే ఉన్నారు. అలాంటి వారిలో ఇప్పుడు కాజల్ అగర్వాల్ చేరారు. లక్ష్మీకల్యాణం అనే తెలుగు చిత్రంతో కథానాయికిగా ఎంట్రీ ఇచ్చారు. ఆ తరువాత వరుసగా అవకాశాలను అందుకుంటూ అగ్ర కథానాయిక స్థాయికి చేరారు. కాజల్ బిజీగా ఉన్న తరుణంలోనే పెళ్లి చేసుకుని సంసార జీవితంలోకి ప్రవేశించారు. అలా ఒక బిడ్డకు తల్లి కూడా అయినా ఈ ఉత్తరాది భామ మళ్లీ నటనపై దృష్టి పెట్టారు. కాజల్ తాజాగా నటించిన ది ఇండియా స్టోరీ చిత్రం జూలై 24న తెరపైకి రానుంది. కమలహాసన్‌తో కలిసి నటించిన ఇండియన్--3 చిత్రం విడుదల కావలిసి ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో కాజల్ సందర్భం వచ్చినప్పుడల్లా గ్లామర్ ను ప్రదర్శిస్తూ అవకాశాల వేటలో పడుతున్నారు. తాజాగా చిత్రపరిశ్రమలో వివక్ష గురించి ఒక ఇంటర్వ్యూలో తన ఆవేదనను వ్యక్తం చేశారు. పారితోషికం విషయంలో ఆడ, మగ మధ్య వివక్ష లేదని చెప్పలేను కానీ ఈ పరిస్థితి మారాలి. సినిమా ఇప్పుడు కార్పొరేట్‌గా మారిపోతోంది. అయినా ఆడ, మగ మధ్య పారితోషికం విషయంలో వివక్ష కొనసాగుతూనే ఉంది. నాకు దక్షిణాది చిత్ర పరిశ్రమపై ఆసక్తి ఎక్కువ. నాకు అక్కడ లేని సౌకర్యం దక్షిణాది చిత్ర పరిశ్రమలో కలుగుతుందని కాజల్ అగర్వాల్ పేర్కొన్నారు.

## నా ఆలోచనా విధానాన్ని వాళ్లు అర్థం చేసుకోలేదు..

### హాట్ టాపిక్‌గా కంగనా రనౌత్ కామెంట్స్



ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండా వచ్చి సినీ ఇండస్ట్రీలో నిలదొక్కుకోవడమంటే చాలా కష్టమని తెలిసిందే. అందులోనా ప్రత్యేకించి సినీ పరిశ్రమలో రాణించాలనుకునే అమ్మాయిలు ఎన్నో కష్టాలను అధిగమిస్తే కానీ సక్సెస్‌ను అందుకోలేరు. అలా సక్సెస్‌ఫుల్‌గా స్టార్‌డమ్ సంపాదించుకోవడమే కాదు రాజకీయాల్లోకి కూడా ఎంట్రీ చట్టసభల్లోకి అడుగుపెట్టింది బాలీవుడ్ భామ కంగనారనౌత్. ఇండస్ట్రీలో ముక్కుసూటితనంతో మొహమాటం లేకుండా ఏ విషయాన్నైనా కుండబద్దలు కొట్టే అతికొద్ది నటీమణుల్లో టాప్‌లో ఉంటుంది కంగనారనౌత్. ప్రస్తుతం భారత్ భాగ్య విధాత సినిమాలో నటిస్తోంది కంగనా. ఈ మూవీ ట్రైలర్‌కు మంచిస్పందన వస్తోంది. ఈ సందర్భంగా ఓ చిట్ చాట్ సెషన్‌లో తన వ్యక్తిగత జీవిత ప్రయాణం, ప్రొఫెషనల్ జర్నీ, సినిమా గురించి కంగనారనౌత్ పలు విషయాలు షేర్ చేసుకుంది. తన తల్లిదండ్రులు తన ఆలోచన విధానాన్ని అర్థం చేసుకోలేదంటూ కెరీర్ తొలినాళ్లకు సంబంధించిన విషయాన్ని షేర్ చేసుకుంది. తాను ఇండస్ట్రీకి 16, 17 ఏండ్ల వయస్సులో ఎంట్రీ ఇచ్చానని.. ఆ తర్వాత క్వీన్, తను వెడ్స్ మను చిత్రాల్లో మంచి సక్సెస్ అందుకున్నానని చెప్పింది. అయితే తాను మంచి స్టార్‌డమ్ సంపాదించినప్పటికి ఎల్లప్పుడూ తన ఎదుగుదల ఇండస్ట్రీలో తన చుట్టూ ఉన్నవారికి నష్టం కలిగించకూడదని నమ్మానని చెప్పింది కంగనా. తన సక్సెస్‌తోపాటు ఇతరులను కూడా ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలనే కోరిక తనకు ఎప్పుడూ ఉండేదని, ఈ నమ్మకం సిల్వర్ స్క్రీన్‌పై, స్క్రీన్ వెనుక తన నిర్ణయాలను ప్రభావితం చేస్తూనే ఉందని చెప్పుకొచ్చింది కంగనా రనౌత్. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.



## నాగచైతన్య వృషకర్మ నుంచి క్రేజీ న్యూస్.. భారీ మొత్తం పలికిన శాటిలైట్ రైట్స్..!

తండేల్ తర్వాత అక్కినేని నాగచైతన్య కాంపౌండ్ నుంచి వస్తున్న ప్రాజెక్ట్ 'వృషకర్మ' . ఈ మూవీకి విరూపాక్ష ఫేం కార్తీక్ దండు దర్శకత్వం వహిస్తున్నాడు. మైథలాజికల్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో లక్కీ భాస్కర్ ఫేం మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది..వార్తాపత్రిక చందా 2026 డిసెంబర్‌లో ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి నెట్టింట రౌండప్ చేస్తోంది. వృషకర్మ శాటిలైట్‌రైట్స్‌ను పాపులర్ టీవీ ఛానల్ జీ తెలుగు దక్కించుకున్నట్టు సమాచారం. జీ తెలుగు భారీ మొత్తానికి వృషకర్మ శాటిలైట్ రైట్స్‌ను కొనుగోలు చేసినట్టు ఇన్‌సైడ్ టాక్. దీనికి సంబంధించి త్వరలోనే అధికారిక ప్రకటన కూడా చేయనున్నారట మేకర్స్.తెలుగు వార్తలు వృషకర్మ లో 'లాపతా లేడీస్' ఫేం స్పర్శ్ శ్రీవాస్తవ విలన్‌గా కనిపించనుండటంతో.. ఇంతకీ క్రేజీ యాక్టర్‌ను డైరెక్టర్ కార్తీక్ దండు ఎలాంటి పాత్రలో చూపించబోతున్నాడన్నది మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర సినీచిత్ర, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై స్టార్ డైరెక్టర్ సుకుమార్ బీవీఎస్ఎన్ ప్రసాద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి అజనీష్ బి.లోక్‌నాథ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967